మీ ఆత్మీయులలో...స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004


# విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 13-09-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 05 పేజీలు : 8 వెల : 1 రూపాయి


Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

## కోవిడ్ కాలంలోనూ 1.75లక్షల ఇళ్లు నిర్మించగలిగాం !

### ప్రధాని నరేంద్ర మోదీ



భోపాల్: దేశాన్ని కరోనా మహమ్మారి పట్టిపీడిస్తున్నప్పటికీ.. పేదవారి కోసం 1.75 లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేవలం 45-60 రోజుల్లోనే ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. పేద ప్రజల్ని సాధికారుల్ని చేయడం ద్వారానే దేశంలో పేదరికం తొలగిపోతుందన్నారు. ఆ లక్ష్యానికి అనుగుణంగానే ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) ప్రారంభమైందన్నారు. ఈ పథకం కింద నిర్మించిన 1.75

తరువాయి 2లో..

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్



తిరుమల: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా కొలువైన తిరుమల శ్రీవారి సన్నిధిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కర్ణాటక సీఎం యడియూరప్ప విచ్చేయనున్నారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండు రోజులు పాటు తిరుమలలోనే సీఎం వైఎస్ జగన్ ఉండనున్నారు. 23వ తేది సాయంత్రం తిరుమలకు సీఎం చేరుకోనున్నారు. గరుడ సేవ సందర్భంగా 23 సాయంత్రం శ్రీవారికి సీఎం జగన్ పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. 24న ఉదయం శ్రీవారిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దర్శించుకోనున్నారు. దర్శనాంతరం నాదనీరాజనం మండపంలో

తరువాయి 2లో..

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నవశకం నాయకుడిగా

## సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారు

### మంత్రి బొత్స సత్యనారాయణ



తాడేపల్లి: ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నవశకం నాయకుడిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. తాడేపల్లిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా ద్వారా 90లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరింది. ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను వైఎస్ జగన్ నెరవేర్చుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు దుష్ట ఆలోచనతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. గతంలో సీబీఐ రాష్ట్రానికి రావడానికి వీల్లేదన్న చంద్రబాబు నేడు సీబీఐ విచారణ అడుగుతున్నారు. ప్రజల్లో అపోహలు తొలగించాలని సీఎం జగన్ విచారణ జరిపిస్తున్నారు. చంద్రబాబులా సీబీఐకి ఈ ప్రభుత్వం భయపడదు. బాధ్యత గల ప్రభుత్వంగా వైఎస్సార్ సీపీ వ్యవహరిస్తోంది. పుష్కరాల పేరుతో 40 దేవాలయాలను చంద్రబాబు కూల్చివేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల మరణానికి చంద్రబాబు కారణమయ్యారు. చంద్రబాబు హయాంలో ఎన్ని ప్రమాదాలు సంభవించిన ఎలాంటి విచారణ జరపలేదు. దేవాలయాల్లో చంద్రబాబు పూజలు చేయాలని చెప్పడానికి సిగ్గుండాలి. దేవుడిని రాజకీయాలకు ముడిపెట్టడం చంద్రబాబు దుష్ట సంప్రదాయం. అధికారం పోయేసరికి చంద్రబాబుకు అందరూ గుర్తుకు వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు బడాబాబులు మాత్రమే

తరువాయి 2లో..

### మెడికల్ కాలేజీల ఏర్పాటుకు

## నిధుల విడుదల

### ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి



అమరావతి: రాష్ట్రంలో పలుచోట్ల మెడికల్ కాలేజీల నిర్మాణానికి సంబంధించి పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఈ మేరకు.. పాడేరు, పులివెందుల, పిడుగురాళ్ల కాలేజీల్లో ఒక్కొక్క చోట 100 ఎంబీబీఎస్ సీట్లు, మచిలీపట్నంలో 150 ఎంబీబీఎస్ సీట్లు, అమలాపురం, ఏలూరు, పిడుగురాళ్ల, మదనపల్లి, ఆదోని, పులివెందులలో కాలేజీలకు

తరువాయి 2లో..

### ఏపీలో కొనసాగుతున్న

## కరోనా ఉగ్రరూపం




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా విజృంభణ కొనసాగుతూనే ఉంది. గడిచిన 24గంటల్లో 76,465 శాంపిల్స్‌ను పరీక్షించగా.. 9901 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తాజాగా మరో 67 మంది ప్రాణాలు కోల్పోయారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 45,27,593 శాంపిల్స్ పరీక్షించగా.. 5,57,587 మందికి వైరస్ సోకినట్టు నిర్ధారణ అయింది. వీరిలో ఇప్పటికే 4,57,008 మంది కోలుకొని డిశ్చార్జి కాగా.. 4846 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఏపీలో 95,733 యాక్టివ కేసులు ఉన్నాయి. గత 24గంటల్లో కొత్తగా 10,292

తరువాయి 2లో..

## ఎన్ని గుళ్లు తిరిగినా ఆయన పాపాలు పోవు

### మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



అమరావతి : టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అంతటి నీచ రాజకీయ నాయకుడు ఎవరూ లేరని, ఎన్ని గుళ్లకు తిరిగినా ఆయన పాపాలు పోవని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “ 19-10-2017 కె. పంటపాడులో రథం దగ్ధమైంది. ఈ ఘటనపై చంద్రబాబు, బీజేపీ, జనసేన ప్రశ్నించలేదు. అంతర్వేది ఘటనను కావాలనే రాజకీయం చేస్తున్నారు. సోషల్ మీడియాలో టీడీపీ దుష్ప్రచారాన్ని నమ్మొద్దు. అలజడి సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూశారు. అంతర్వేది

తరువాయి 5లో..

## కుట్రపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

### డీజీపీ గౌతం సవాంగ్



విజయవాడ : మత సామరస్యానికి ప్రతీకైన ఆంధ్రప్రదేశ్‌లో కుట్రపూరిత చర్యలకు పాలడితే కఠిన చర్యలు తప్పవని డీజీపీ గౌతం సవాంగ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద భద్రతాచర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద పరిసర ప్రాంతాలు స్పష్టంగా కనిపించే విధంగా లైట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించామన్నారు. అగ్నిప్రమాద

తరువాయి 2లో..

## ఏపీలో మరోసారి పన్ను బాధుడు




అమరావతి : రాష్ట్రంలో సహజ వాయువుపై వ్యాట్ చట్టం ప్రకారం పన్ను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 14.5 శాతం నుంచి 24.5శాతానికి విలువ ఆధారిత పన్నును పెంచుతూ వాణిజ్య పన్నులశాఖ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే ఐదు రకాల పెట్రోలియం ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వం విలువ ఆధారిత పన్ను వసూలు చేస్తోంది.

ముడిచమురుపై 5శాతం మేర, పెట్రోల్‌పై 31శాతంతో పాటు అదనంగా నాలుగు రూపాయల మేర పన్ను వసూలు చేస్తోంది. డీజిల్‌పై 22.5శాతంతో పాటు అదనంగా నాలుగు

తరువాయి 2లో..

## చినజీయర్ స్వామికి మాతృవియోగం



శంషాబాద్ (హైదరాబాద్): ప్రముఖ ఆధ్యాత్మికవేత్త త్రిదండి రామానుజన్ చినజీయర్ స్వామికి మాతృ వియోగం కలిగింది. చినజీయర్ స్వామి మాతృమూర్తి అలివేలు మంగమ్మ (85) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నారాయణగూడలో తుదిశ్వాస విడిచారు. శంషాబాద్ మండలంలోని శ్రీరామనగరం చినజీయర్ స్వామి ఆశ్రమం సమీపంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ(జీవా) ప్రతినిధులు తెలిపారు.

## నాణ్యమైన విద్యుత్ పొందడం రైతు హక్కు

### శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్

గుంటూరు: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ పొందడం రైతుల హక్కు అని మాజీమంత్రి, శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకాన్ని మరింత మెరుగైన రీతిలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. వచ్చే 35ఏళ్ల వరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కు ఢోకా ఉండదని స్పష్టం చేశారు. శనివారం స్థానిక రామన్నపేటలోని ఏపీ మద్యవిమోచన ప్రచార కమిటీ కార్యాలయంలో జనచైతన్య వేదిక ఆధ్వర్యాన నిర్వహించిన విలేకరుల సమా వేశంలో డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడారు. ఉచితవిద్యుత్ పథకానికి నగదు బదిలీ చేయడంతో ప్రభుత్వానికి బాధ్యత, రైతుకు జవాబు దారీతనం వస్తుందన్నారు. పగటిపూట నాణ్యమైన విద్యుత్ పొందడం వ్యవసాయం చేసే రైతుకు హక్కుగా ఉండాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నగదుబదిలీ నిర్ణయానికి శ్రీకారం చుట్టారని

తరువాయి 2లో..

## రూ.12 కోట్లకు టోకరా వేసిన నూతన్ నాయుడు

### ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకు కేసు




విశాఖపట్నం: విశాఖలో దళిత యువకుడి శిరోముండనం కేసులో నిందితుడైన నూతన్‌నాయుడు ఇద్దరికి బ్యాంకు ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఏకంగా రూ.12 కోట్లకు టోకరా వేయడంపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశాఖ జిల్లా రావికమతం ప్రాంతానికి చెందిన నూకరాజు, తెలంగాణలోని చేవెళ్లకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి మిత్రులు. హైదరాబాద్‌లో నూకరాజు సీసీకెమెరాలు, శ్రీకాంత్‌రెడ్డి స్థిరాస్తి వ్యాపారం చేసేవారు. లావాదేవీల్లో భాగంగా నూతన్‌నాయుడితో వారికి స్నేహం కుదిరింది. ఈ క్రమంలో వారికి ఎస్‌బీఐలో ఉద్యోగాలిప్పిస్తామని నమ్మబలికాడు. ఆ బ్యాంకులో దక్షిణ భారత రీజియన్ డైరెక్టర్ పోస్టు కోసం శ్రీకాంత్‌రెడ్డి రూ.12 కోట్లు, ఉద్యోగం కోసం నూకరాజు రూ.5 లక్షలు చెల్లించారు. రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో తాము మోసపోయామని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు వివరించారు. అంత భారీగా డబ్బులిచ్చే స్థాయి శ్రీకాంత్‌రెడ్డికి ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు మహారాణిపేట సీఐ సోమశేఖర్ ‘ఈనాడు’కు తెలిపారు. నూతన్‌నాయుడుకి సహకరించిన శశికాంత్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశామని చెప్పారు. ఇప్పటికే శిరోముండనం కేసులో అరెస్టై జైల్లో ఉన్న నూతన్‌నాయుడిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. మోసం కేసు కూడా విచారణ చేయాలని నిర్ణయించారు.



Star Facilities with Economic Price
@999/-
Centrally located with good hospitality
• 32 " LED TV with USB drive
• E-Safe Locker
• Coffee / Tea Maker
• WIFI Internet
• 24 Hrs running hot/cold water
• Lift facility
• Standby Generator
• Complimentary Mineral Water Bottle

Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

# మీ ప్రాణాలను కాపాడాలనేదే నా ఉద్దేశ్యం



శ్రీకాకుళం : "మీ ప్రాణాలు కాపాడాలి అనేదే నా ఉద్దేశ్యం" అని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. కోవిడ్ భారీన పడిన ప్రతి ఒక్కరిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. మంగువారితోటలో రెడ్ క్రాస్, పి.వి.ఎస్ రామ్మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫేష్ షీల్డుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కలెక్టర్ నివాస్ పాల్గొని ఫేష్ షీల్డులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ప్రజలు అంటే నాకు ఇష్టమని పేర్కొంటూ లాక్ డౌన్ సమయంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి ఎంతో సహకరించారని అన్నారు. లాక్ డౌన్ విధించడంలో వేరే ఉద్దేశ్యం ఏమి లేదని స్పష్టం చేస్తూ, మీ ప్రాణాలను కాపాడలనేదే నా ఏకైక ఉద్దేశ్యం అని చెప్పారు. ఆసుపత్రులలో ఐసియులో ఉన్న ప్రతి ఒక్కరి పేరు నాకు తెలుసని, వారందరిని నా బంధువులుగా చూస్తున్నానని కలెక్టర్ చెప్పారు. వారి కోసం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు వారి బంధువులకు కూడా తెలియకపోవచ్చని తెలిపారు. పగలు జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తుండగా, రాత్రి స్వయంగా నేను పర్యవేక్షిస్తున్నానని కలెక్టర్ చెప్పారు. వైద్యులు నర్సులు రాత్రి పగలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, వైద్య సేవలు అందించుటకు ఎంతో కష్టపడతున్నారని తెలిపారు. ఆసుపత్రుల్లో ఉన్నవారి ప్రాణాలను కాపాడుటకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేషెంటు ఆరోగ్యం మెరుగు పడాలని కనీసం మూడు గంటలు వైద్యులతో సమీక్షిస్తున్నామని, నిరంతరం పర్యవేక్షిసు న్నామని చెప్పారు. కరోనా లక్షణాలు వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆసుపత్రుల్లో చేరాలని ఆయన సూచించారు. చివరి క్షణంలో వచ్చి ఆసుపత్రుల్లో చేరుతున్నారని, ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన అన్నారు.

పేస్ షీల్డ్ వాడండి : మాస్కులతో పాటు ఫేషి షీల్డ్ ల వినియోగం తో 80 శాతం మేర కరోనా భారీన పడే అవకాశం లేదని కలెక్టర్ నివాస్ అన్నారు. స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో స్లమ్ ప్రాంతాల్లో 25 వేల ఫేషి షీల్డ్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. కరోనా నివారణకు జిల్లాలో అనేక చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

ఇందులో భాగంగా తాజాగా ఫేషి షీల్డ్ ల పంపిణీ చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్లాస్మా దానం చేసిన వారికి రూ.5 వేల చెక్కును కలెక్టర్ అందజేసారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ పి.నల్లనయ్య, రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన రావు, రెడ్ క్రాస్ సభ్యులు పి.శ్రీకాంత్, చక్రవర్తి, పి.వి.ఎస్. రామ్మోహన్ ఫౌండేషన్ అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 నుంచి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూన్ 2020 లో నిర్వహించాల్సిన వార్షిక పరీక్షలని ఈ నెల 17 వ తారీఖు నుంచి జరపడానికి ఏర్పాట్లు చేసింది. భారత ప్రభుత్వ సూచనలను అనుసరించి చివరి సంవత్సరం మరియు చివరి సెమిస్టర్ పరీక్షలు రాసే విద్యార్థులందరికి ఇప్పుడు పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షల కోసం దేశ వ్యాప్తంగా 718 పరిక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు వాటిలో 59 పరిక్షా కేంద్రాలు దేశంలోని వివిధ జైళ్లలో ఏర్పాటు చేశారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో 5 జిల్లాలో 6 పరిక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ 6 కేంద్రాలలో సుమారు 3000 మంది విద్యార్థులు పరీక్షలు రాయటానికి సిద్ధంగా వున్నారు. వీరందరికీ హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతారు. అర్హత కలిగిన విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లోకి వెళ్లి తమ హాల్ టిక్కట్లను డౌన్లోడ్ చేసుకోవాలని దానితో పాటు తమ గుర్తింపు కార్డులతో పరీక్షలకు హాజరు కావాలని ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు కోరారు. హాల్ టికెట్లను పొందడంలో ఇబ్బందులు ఎదురైతే వారు సరాసరి పరిక్షా కేంద్రాల వద్ద ఉన్న లిస్టు లలో తమ పేరు సరి చూసుకొని పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ పరీక్షలు జరిగే నెల

రోజుల్లో పరిక్షా కేంద్రాల వద్ద భారత ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కోవిడ్ పరిరక్షణ చర్యలు ముఖ్యంగా సామాజిక దూరం పాటించడం, పరిశుభ్రతకు ముప్పు వాటిల్లకుండా తగిన చర్యలు చేపడతారు. విద్యార్థులు కూడా తమ పరిధిలో తాము వ్యక్తిగత శుభ్రత, సామాజిక దూరం పాటిస్తూ పరీక్షలు రాసే క్రమములో ఇతరులకు ముఖ్యంగా సహా విద్యార్థులకు పరిక్షా కేంద్రాల సిబ్బందికి, ఇగ్నో అధికారులకు సహకరించాలని కోరుతున్నారు. మొబైల్ ఫోన్స్ వంటి సాంకేతిక ఉపకరణాలు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు. ఇగ్నో జారి చేసిన గుర్తింపు కార్డు తప్పని సరిగా తీసుకు రావాలి. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని లేదా సంబందిత పరీక్షా కేంద్రాలను ముందుగానే సంప్రదించాలి..

## అక్క చెల్లెమ్మలకు అర్ధిక భరసా కల్పించడమే వైసీపీ ప్రదాన ధ్యేయం

- పరవాడ మండల అక్క చెల్లెమ్మల మొఃఖంలో ఆనందహేళ
- సిఎం జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పైలా



పరవాడ : పేదింటి అక్క చెల్లెమ్మలకు అర్ధిక భరోసా కల్గించటమే వెట్కసిపి ప్రభుత్వము ప్రదానద్యేయమనీ వెట్కసిపి రాష్ట సిఇసి సభ్యులు పైలా శ్రీనువాసురావు అన్నారు. ప్రభుత్వము ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పథకం ఒక వరమనే అన్నారు .మహిళా సంఘాల అభ్యున్నతికి బలోపేతానికి ముఖ్యమంత్రి వెట్కయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారనీ తెలిపారు. మహిళా సాధికారతకుఅయిన పెద్దపేట వేస్తున్నారు అన్నారు. పరవాడ మండలములో ఉన్న అక్కచెల్లిల్లు ముఃఖంలో ఆనందము కనిపించడానికి సిఎం జగన్ అన్న అహర్నసులు కష్టపడుతున్నారు అన్నారు .పేద మహిళలకు అసరా అందించివారిని అర్ధికంగా అదుకోవాలీ అన్నదే ప్రభుత్వఅశయమనీ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ అన్న వెట్కయస్అర్ అసరా పేరుతో అడపడచులుకు అండగా నిలుస్తున్నారు అన్నారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయలన్నదే వెట్కసిపి ప్రభ్రుత్వ ద్యెయమనీ అన్నారు .మహిళా సాధికారతమే లక్షంగా ప్రభుత్వం వెట్కయస్ అర్ చేయూత పథకాన్ని ప్రారంభించి 45 ఏళ్ళు నిండిన బిసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గలకు చెందిన మహిళలకు ఏడదికి 18,750 పించన్లు క్రింద చెల్లిస్తున్న ఘనత జగన్ కే దక్కింది అన్నారు. ఈదిశగా వెట్కయస్ అర్ అసరా పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు అన్నారు .ఇటువంటి చక్కటి కార్యక్రమలకు శ్రీకారం చూట్టిన వెట్కయస్ జగన్ అన్నకు వెట్కసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు మరియు ముఖ్యమంత్రి జగన్ మొహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

### అంగన్‌వాడీ కేంద్రాల్లో

# పోషకాహారం పంపిణీ

బలిజిపేట: మండలంలోని వెంగాపురం, బలిజిపేట, చిలకలపల్లి గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైకాపా నాయకులు శనివారం పోషకాహారాన్ని అందజేశారు. ఆయా గ్రామాల్లోని...

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన వివిధ రకాల పోషకాహార పొట్లాలను అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో వైకాపా నాయకులు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వం అందజేసిన పౌష్టికా హారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని నాయకులు సూచించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం నిర్దేశించే మెనూ ప్రకారం పోషకాహారాన్ని సంపూర్ణంగా అందజేయాలని వారు కోరారు.

కార్యక్రమంలో బొబ్బిలి ప్రాజెక్టు ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రేణుక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



కడప : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాల నియామకం-2020 పరీక్షలను కోవిడ్ నిబంధనలను పాటిస్తూ.. పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షల నిర్వహణ అధికారులను జిల్లా జేసీలు సాయికాంత్ వర్మ, ధర్మ చంద్రా రెడ్డిలు అదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సభాభవన్ లో పరీక్షల నిర్వహణాధికారులకు నిర్వహించిన 2వ రోజు శిక్షణా కార్యక్రమంలో వారు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జేసీ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ... కోవిడ్ 19 వ్యాప్తి నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ నియామక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు, సిబ్బందితో పాటు పరీక్షల విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ.. కోవిడ్-19 నియంత్రణ ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలన్నారు. పరీక్షలను నిర్వహించే అన్ని దశల్లోనూ కోవిడ్ నియమ నిబంధనలను జాగ్రత్తగా పాటిస్తూ పరీక్షలకు హాజరవ్వాలని సూచించారు. ఫేస్ మాస్క్, భౌతిక దూరం వంటి స్వీయ రక్షణ చర్యలను పాటిస్తూ ఎవరికివారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

ప్రజారోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 20 నుండి 26 తేదీ వరకు జరిగే పరీక్షలను.. సంబంధిత అధికారులు సజావుగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన %జూఎ×ణ%-19 నిబంధనలను అనుసరించి పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. పరీక్షల ప్రారంభ సమయానికి ముందే అభ్యర్థులకు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి చేరుకునేలా సమాచారం తెలియ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో ముందస్తుగా ఇన్విజిలేషన్ సిబ్బందికి ఎంట్రీ పాయింట్ వద్ద థర్మల్ గన్ సాయంతో శరీర ఉష్ణోగ్రతను తనిఖీ చేయాలన్నారు. కొవిడ్-19 ప్రోటోకాల్ ప్రకారం పరీక్షా హాళ్ళను పూర్తి స్థాయిలో క్రిమి రహితం అయ్యేలా.. పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలి. పరీక్ష నిర్వహణ విధివిధానాలను సంబంధించి ఎవరెవరు ఎలాంటి భాద్యతలు నిర్వహించాలనే వివరాలను... శిక్షణ కార్యక్రమంలో అందించిన డిఎస్సి-2020 నిర్వహణ విధివిధానాల బుక్ లెట్ లో క్షున్నంగా పొందుపరచడం జరిగిందన్నారు. ఆ ప్రకారం ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలను విధిగా అనుసరించి.. పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అనంతరం.. పరీక్షల నిర్వహణ అధికారులకు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను, విధివిధానాలు, నియమ నిబంధనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు క్షున్నంగా వివరించారు.

ఈ కార్యక్రమనికి జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, సంబందిత శాఖల నుండి పరీక్షల నిర్వహణ విధులకు ఎంపిక చేసిన జిల్లా, పరీక్షా కేంద్రాల స్పెషల్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, విద్యాశాఖాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పలువురు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.న

మొదటి పేజీ తరువాయి

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్

నిర్వహిస్తున్న సుందరకాండ పారాయణంలో ఇద్దరు ముఖ్యమంత్రులు పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. అనంతరం కర్ణాటక అతిథి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో ఇరువురు సీఎంలూ పాల్గొంటారు. ఆ తర్వాత తిరిగి పద్మావతి అతిథి గృహానికి చేరుకొని అల్పాహారం స్వీకరించి సీఎం జగన్ తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.

## ఏపీలో కొనసాగుతున్న కరోనా ఉగ్రరూపం

మంది డిశ్చార్జి అయ్యారు.

గోదావరి జిల్లాలో ఉగ్రరూపం

రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల్లో కరోనా ఉగ్రరూపం కొనసాగుతోంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లాలో 1398 పాజిటివ్ కేసులు రాగా.. పశ్చిమగోదావరి జిల్లాలో 1069 కొత్త కేసులు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లాలో 1146, చిత్తూరు జిల్లాలో 932 చొప్పున కొత్త కేసులు వచ్చాయి.

రాష్ట్రంలో కొత్త మరణాలు ఇలా..

కడప జిల్లాలో కొత్తగా మరో తొమ్మిది మంది కరోనాకు బలికాగా.. చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో ఎనిమిది మంది చొప్పునబీ నెల్లూరులో ఏడుగురు, గుంటూరులో ఆరుగురు, కృష్ణా, కర్నూలు, విశాఖ జిల్లాల్లో ఐదుగురు చొప్పున మృతిచెందారు. అలాగే, పశ్చిమగోదావరి జిల్లాలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. అనంతపురం, తూర్పుగోదావరి జిల్లాల్లో ముగ్గురేసి చొప్పున, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు.

## కోవిడ్ కాలంలోనూ 1.75లక్షల ఇళ్లు నిర్మించగలిగాం !

లక్షల ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మోదీ వర్చువల్ సమావేశం ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మోదీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేసేందుకు మోదీ కృషి చేస్తున్నారన్నారు. 20లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకోగా మధ్యప్రదేశ్‌లో ఇప్పటికే 17 లక్షల ఇళ్లు పూర్తయ్యాయన్నారు.

## కుట్రపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నియంత్రణ పరికరాలు, నిరంతరం పరివ్యేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జియో ట్యాగింగ్, నిరంతర నిఘా కొనసాగించే విధంగా ఎస్పీలను అప్రమత్తం చేశామని తెలిపారు

రాజకీయ లబ్ధి కోసమే గుడివాడ ఘటన: రవీంద్రనాథ్ బాబు

నిరాదరణ ఆరోపణలతో మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు హెచ్చరించారు. గుడివాడలో జరిగిన సంఘటన రాజకీయ లబ్ధి కోసమే జరిగింది అన్నారు. నిరాదరణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తాగుడుకి బానిసలైన ఇద్దరు వ్యక్తులు మద్యం కొనడానికి అవసరమైన డబ్బుల కోసం హుండీని బద్దలు కొట్టారని విచారణలో వెల్లడించారన్నారు. హుండీలో 600 రూపాయలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారని తెలిపారు. జిల్లాలో ఉన్న మతాలకు సంబంధించిన అన్ని ప్రార్థనామందిరాల దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చాలని సూచించామన్నారు. ప్రశాంతంగా ఉన్న మతాల మధ్య వివాదాలు రాజేసి వ్యక్తిగత, రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటే చర్యలు తప్పవని రవీంద్రనాథ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నవశకం నాయకుడిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారు

గుర్తుకు వస్తారు. దళితులపై దాడులు చేసిన వారిపై వెంటనే సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారు. ఒక నేత చంద్రబాబుకు వంతపాడతారు. మరొక జాతీయ పార్టీ నేత చర్చ్‌పై రాళ్ళు రువ్విన వాళ్ళను విడుదల చేయాలంటున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అవసరం లేదా..? చంద్రబాబు తన హయాంలో వైఎస్సార్ ఆసరా వంటి కార్యక్రమం ఒక్కటైనా పెట్టారా..? శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. రఘురామ కృష్ణంరాజు చౌకబారు మాటలకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. రఘురామ కృష్ణమ రాజును రాజీనామా చేస్తే చేయమనండి. మూడు రాజధానులపై ప్రభుత్వం చట్టం చేసింది. ఆ ప్రకారం ముందుకు వెళతాం. రాజధాని వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డ వారిని చట్టం తనపని తాను చేసుకుపోతుంది. అవినీతికి పాల్పడ్డ వారిని వదలి పెట్టేది లేదు' అని మంత్రి బొత్స వెల్లడించారు.

## ఏపీలో మరోసారి పన్ను బాధుడు

రూపాయల మేర, ఎయిర్ టర్బైన్ ఫ్యూయల్‌పై ఒకశాతం మేర వాణిజ్య పన్నుల శాఖ వ్యాట్ వసూలు చేస్తోంది. కొవిడ్ కారణంగా పన్నులపై గత ఐదు నెలలుగా ఆదాయం కోల్పోయినందున సహజవాయువుపై అదనంగా 10 శాతం మేర వ్యాట్ పెంచుతున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. 2020 ఏప్రిల్ నాటికి రూ.4,480 కోట్ల రూపాయల ఆదాయం రావాల్సి ఉండగా..కేవలం రూ.1323 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చినట్టు ప్రభుత్వం తెలిపింది. పలు ప్రభుత్వ పథకాలకు నిధులు కావాల్సి ఉన్నందున సహజవాయువుపైనా పన్ను పెంచుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

## మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నిధుల విడుదల

104.17 కోట్ల రూపాయలతో స్థలాల కొనుగోలుకై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకై ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా పరిపాలన అనుమతులు జారీ చేశారు. విశాఖ జిల్లా పాడేరు, వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల, గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకై 500 కోట్లు, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వైద్య కళాశాల ఏర్పాటుకు రూ. 550 కోట్లు మొత్తంగా 2050 కోట్ల రూపాయలకు పరిపాలనా అనుమతులు జారీ చేశారు.

## నాణ్యమైన విద్యుత్ పొందడం రైతు హక్కు

వివరించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి మొట్టమొదటి ఫైలుపై సంతకం చేసి అమలు చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ పథకాన్ని నీరుగార్చాయన్నారు. టీడీపీ సర్కార్ హయాంలో పగటి పూట 9 గంటల పాటు కరెంటు ఇచ్చే పరిస్థితులే లేవన్నారు. వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో దాదాపు 40 శాతం ఫీడర్లలో పగటి పూట 9 గంటలు కరెంటు ఇవ్వడానికి మౌలిక సదుపాయాలే లేవన్నారు. ఈ పరిస్థితులను మార్చడానికి, ఫీడర్ల ఏర్పాటు, అప్‌గ్రేడేషన్ పనుల కోసం వైఎసార్ ప్రభుత్వం రూ.1,700 కోట్లు కేటాయించిందని.. దీని వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 89 శాతం ఫీడర్లలో పగటిపూటే 9 గంటలపాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నట్లు డొక్కా మాణిక్యవరప్రసాద్ చెప్పారు. మిగిలిన చోట్ల కూడా వేగంగా పనులు పూర్తి చేసి రబీ నాటికి పూర్తి స్థాయిలో 9 గంటలపాటు పగటి పూటే కరెంటు ఇస్తారని వివరించారు.

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. 2019 మార్చి 31 నాటికి చంద్రబాబు ఉచిత విద్యుత్ పథకం కింద డిస్కంలకు డబ్బులు ఇవ్వకుండా దాదాపు రూ.8 వేల కోట్లు బకాయిపెట్టారని..వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ డబ్బు మొత్తం చెల్లించిందని చెప్పారు. ఈ డబ్బులు చెల్లించడమే కాకుండా నాణ్యమైన కరెంటు ఇవ్వడానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు వివరించారు. రైతుల విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే 30 నుంచి 35 సంవత్సరాలపాటు ఉచిత విద్యుత్ పథకానికి ఎలాంటి ఢోకా రానివ్వకుండా 10 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. తద్వారా యూనిట్ కరెంటు రూ.2.5 కే ప్రభుత్వానికి వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు దీని వల్ల ప్రభుత్వంపై భారం తగ్గుతుందని.. ఉచిత విద్యుత్ పథకం స్థిరంగా, నిరంతరాయంగా కొనసాగడానికి ఇది దోహదం చేస్తుందని లక్ష్మణరెడ్డి స్పష్టంచేశారు. రైతులపై ఒక్క పైసా భారం పడదన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం మనసున్న, రైతుల పక్షపాత ప్రభుత్వమని.. రైతులకు ఒక్క పైసాకూడా నష్టం జరగదని పేర్కొన్నారు. ఎస్పీడీసీఎల్ ఏడి సురేష్ బాబు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పథకానికి నగదు బదిలీ వంటి కొత్తగా తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఉచిత విద్యుత్ రూపేణా ఎంత వాడుతున్నాం.. ఎంత ఖర్చు చేస్తున్నామో తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక ఖాతాల్లోకి వేసే డబ్బును రైతులే డిస్కంలకు చెల్లిస్తారని వివరించారు.నాణ్యమైన కరెంట్ పగటి పూట 9 గంటల పాటు రాకపోతే రైతులు డిస్కంలను నిలదీయొచ్చని.. సంబంధిత అధికారులను ప్రశ్నించవచ్చున్నారు. దీని వల్ల జవాబుదారీతనం, బాధ్యత పెరుగుతాయని..అధికారులకు కూడా రైతుల పట్ల జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ప్రతినెలా రైతులకు ఖాతాల్లో డబ్బులు పడతాయని.. ఆ డబ్బులు డిస్కంలకు వెళతాయన్నారు. దీనివల్ల డిస్కంల ఆర్థిక పరిస్థితులు కూడా బాగుంటాయని సురేష్ బాబు వివరించారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం

**- 50వ వార్డులో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం**



మాధవధార : మహిళా సాధికారతే లక్ష్యంగా అక్కచెల్లమ్మలు జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రేటర్ విశాఖ 50 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వావిళ్ళపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం 50 వ వార్డు లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వి.ప్రసాద్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వి.ప్రసాద్ మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా ప్రతి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల నాటికీ వున్న అప్పును మొదట విడత అక్క చెల్లమ్మల ఖాతాలో జమచేసిన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ ఆసరా పథకం ద్వారా లబ్దిపొందిన మహిళలు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సీ ఓ సత్యవతి (278) వెల్ఫేర్ సెక్రెటరీ జ్యోతి (279)వెల్ఫేర్ సెక్రెటరీ ధనలక్ష్మి,ఆర్ పీ రాజేశ్వరి, హెచ్ఆర్పీ పద్మజ, ఆర్పీ పార్వతి, వార్డ్ అధ్యక్షురాలు పప్పల సునీత, పైడి కృష్ణారావు మాస్టర్, సీపాన రాము, ఎం.లక్ష్మి, మాలతి మరియు పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్ రెడ్డికి పాలాభిషేకం



భీమునిపట్నం : వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వై ఎస్ ఆర్ ఆసరా ద్వారా ఆరువేల ఏడు వందల కోట్ల రూపాయల తో 8 లక్షల డెబ్బయి వేల మంది కి రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధి చేకూరుతుంది. ఈ సందర్భంగా జీవి ఎం సి 2వ వార్డులో శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వై యస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు పిల్లి ప్రసాద్, సీనియర్ నాయకుడు చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, చిల్ల సూర్యనారాయణ, తెడ్లపు అప్పలరాజు, జీరు ప్రమీల తదితర నాయకులు పాల్గొన్నారు.

## వివేకానంద అనాథ వృద్ధాశ్రమంలో..

# 'విల్లూరి' సేవా కార్యక్రమాలు



విశాఖపట్నం : విశాఖ, వన్టౌన్ ప్రాంతంలో ఉన్న.. వివేకానంద అనాథ వృద్ధాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు, రొట్టెలు, కేకులు, రస్కులు, భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా.. వివేకానందుని స్ఫూర్తితో సంస్థ చేపడుతున్న.. సేవా కార్యక్రమాలను.. ఆయన ఎంతగానో ప్రశంసించారు. లాక్‌డౌన్ సమయంలో.. గర్భిణీలు, బాలింతలు, అనాధలు, వృద్ధులు, కూలీలకు కార్మికులకు, రైతులకు.. అల్పాహారాలు, భోజనాలు అంద జేశారని కొనియాడారు. నిరుపేద కుటుంబా లకు.. బియ్యం బస్తాలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారని శ్లాఘించారు. సంస్థ చేపట్టే సేవాకార్యక్రమాలకు.. తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల కోసం.. విల్లూరి భాస్కరరావు.. నిర్విరామంగా అలుపెరగకుండా చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని, ఎంతో అమూల్యమైనవని అభినందించారు.. పేద కుటుంబాల పట్ల ఆయన చూపిస్తున్న ఔధార్యం, దయ అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇల్ల రాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఐటిజెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ



విష్ణుదత్తా తోట | కార్తీక్ పొంతుల | రేవంత్ వాసిరెడ్డి | రిషితా ఇమంది | రక్షణ్ తేజ్ బగ్గం



సాయి చైతన్య చెట్టుపల్లి | కె.భరత్ కల్యాణ్‌రామ్ | నాగవెంటక సాయికుమార్‌రెడ్డి

విశాఖపట్నం : శనివారం ప్రకటించిన ఐఐటి జెఈఈ మెయిన్ ఫలితాలలో ఫిట్జీ విద్యార్థులు 10 లోపు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీ 2, 6, 9 ర్యాంకులతో పాటు 100 లోపు 28 ర్యాంకులు తో మరల తమ విజయభేరిని మ్రోగించారు.



సెంటర్ హెడ్ పి.మస్తాన్ రావు

ఫిట్జీ విశాఖపట్నం సెంటర్ నుండి...

కార్తీక్ పొంతుల ఆల్ ఇండియా 716 వ ర్యాంకు, విష్ణు దత్త తోట ఆల్ ఇండియా 757 వ ర్యాంకు, రేవంత్ వాసిరెడ్డి ఆల్ ఇండియా 1060 వ ర్యాంకు, రిషిత ఇమంది ఆల్ ఇండియా 1439 వ ర్యాంకు, రక్షణ్ తేజ్ బగ్గం ఆల్ ఇండియా 1583 వ ర్యాంకు, కె. భరత్ కళ్యాణ్ రామ్ ఆల్ ఇండియా 1799 వ ర్యాంకు, చైతన్య చెట్టుపల్లి ఆల్ ఇండియా 1806 వ ర్యాంకు, నాగ వెంకట సాయి కుమార్ రెడ్డి ఆల్ ఇండియా 1920 వ ర్యాంకులతో తమ ప్రతిభను చాటారు.ఫిట్జీ విశాఖపట్నం సెంటర్ నుంచి 608 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 449 (73.84%) మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హతను సాధించారు. ఈ సందర్భంగా సెంటర్ హెడ్ పి. మస్తాన్ రావు మాట్లాడుతూఈ విజయానికి కారకులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# 38వవార్డులో డ్వాక్రా మహిళలు జగనన్నకు పాలాభిషేకం



విశాఖపట్నం : శనివారం 38 వవార్డు లో జోన్ 3 టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకట రత్నం ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళా సంఘాల మహిళలకు ఋణమాఫీ చేయుటలో భాగముగా వైఎస్ఆర్ ఆసరా సంకల్పించినారు ఇందులకు గాను మా 38 వ డివిజన్ కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు అందరూ కలిసి జగన్ అన్నకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, తరువాత సభ్యులు అందరూ కలిసి పిదప ర్యాలీ నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో మాజీ ర్పొరేటర్ బొదిలపటి ఉమా మహేశ్వర రావు, జి.వి.యం.సి యుసిడి ఏపిఎం నాగమణి మేడం, వార్డు ప్రెసిడెంట్ సన్యాసి రావు, ప్రసాద్, బాబ్జి, ఆదిలు, వల్లి శ్రీనివాసారావు, సురేష్, కిరణ్, ఆర్పీలు, ఎస్-ఎల్ఎఫ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టివలస జ్యూట్ మిల్ కు పూర్తిగా సమస్య పరిష్కారం



భీమునిపట్నం : గత 15 రోజులుగా సుదీర్ఘ చర్చలలో చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాస రావు (అవంతి) ఆదేశాలు మేరకు గత అగ్రిమెంట్ కరోనా కారణంగా లేట్ అయినందున

శనివారం విశాఖపట్నం ఏసిఎల్ సమక్షంలో కార్మికులకు న్యాయం జరిగేటట్లుగా కొత్తగా రెండు పాయింట్లు జత చేశారు. 2009 నుండి 2020 వరకు లాకౌట్ కాలంలో మరణించిన కార్మికులకు నష్ట పరిహారంగా

ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా యాజమాన్యం అంగీకరించింది.అలాగే ఆరువందల తొబ్బయి రెండు మంది మారు పేరు కార్మికులకు పేర్లు మార్పు చేసే భాద్యత యాజమాన్యం తీసుకుంటూ హై కోర్టు కు అయ్యే ఖర్చులు పూర్తిగా యాజమాన్యం తీసుకోవటానికి అంగీకరించింది. అక్టోబరు ఒకటి నుండి డిసెంబర్ 31 వ తేదీ లోపు బకాయిలు చెల్లించటానికి జరిగిన అగ్రిమెంట్ శనివారం కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు వంద మంది పాల్గొని సంతకాలు చేశారు. అనంతరం మంత్రి అవంతి శ్రీనివాస రావు చేసిన కృషికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస జ్యూట్ మిల్ యాజమాన్యం ప్రతినిధి లలిత మోహన్ మాట్లాడుతూ కార్మికులకు చివరి పైసా అంది నంతవరకు బాధ్యత వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి సహరించిన ప్రభుత్వానికి, మంత్రి, జ్యూట్ మిల్ కార్మిక సంఘాలకు యాజమాన్యం తరపున కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ యొక్క అగ్రిమెంట్ లో చిట్టివలస జ్యూట్ మిల్ యాజమన్యం తరుపున లలిత మోహన్, జోషి సహాయ కార్మిక కమీషనర్ సి.సాంభశివ ఐ ఎన్ టి యు సి నుండి కాకర్లపూడి వరహాల రాజు, చిల్ల వెంకట రమణ, జీరు వెంకట రెడ్డి, కాంగ్రెస్ కార్మిక సంఘం నుండి జీరు కైలాస రెడ్డి, ఎం.ఆదినారాయణ, దల్లి. అప్పల రెడ్డి, ఏ ఐ టి యు సి నుండి పడాల రమణ , కొండపు ఈశ్వర రావు, చిల్ల అప్పల సూరి, టి ఎన్ టి యు సి నుండి సాడి అచ్చరావు, మద్దిల దేవుళ్ళు, నరవ రామారావు లు పాల్గొన్నారు.

# అక్కాచెల్లెమ్మల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్**



అనకాపల్లి : అక్కాచెల్లమ్మల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం పట్టణంలో వేల్పులవీధి సీతారామ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో బాగంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన నవరాత్రలు హామీలలో భాగంఘా వైఎస్ఆర్ ఆసరా పదకం కింద డ్వాక్రా మహిళలకు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు. పేద ఇంటి అక్కాచెల్లెళ్లను ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళాలు ఆర్ధిక సాదికారత సాదించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేసేందుకు ముఖ్యమంత్రి నడుం బిగించారని చెప్పారు. అబ్యుదయ పధంలో పయనించాలన్న సంకల్పమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. పొదుపు సంఘాలలో మహిళలు 2019 ఏప్రిల్ 11నాటికి తీసుకున్న రుణాలను పూర్తిగా తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం ఈ పధకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. స్వయం సహాయక బృందాల మహిళల రుణాల చెల్లింపుల కోసం తొలి విడతగా ఆరువేల 792 కోట్లు నిధులను ప్రభుత్వం మహిళల ఖాతాలో జమ చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 87 లక్షల మంది మహిళలు లబ్దిపొందారని చెప్పారు. నాలుగేళ్లలో 27వేల కోట్లు చెల్లించనున్నట్లు చెప్పారు. నగదును మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నతంగా ఎదగాలని ఆకాం క్షించారు. అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అనకాపల్లి డోన్ పరిదిలో 1216 పొదుపు సంఘాలలో 11వేల 439 మంది లబ్దిదారులు ఉన్నారని, దీనికి 9 కోట్ల 91లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. అనకాపల్లిని ఆదర్స నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.మందపాటి జానకిరామరాజు, అద్యక్షతన ఈ జరిగిన ఈ సమావేశంలో జానకిరామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో అమర్‌నాధులు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. 400 కోట్లతో వైద్య కళాశాల సూపర్ స్పెషాలటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు 33 కోట్లతో అగనంపూడి వాటర్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పక్ష నేతల తీరుపై ధ్వజమెత్తారు. అభివృద్దిని స్వాగతించాల్సింది పోయి అవరోదాలు సృష్టించడం తగదన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ శ్రీరామమూర్తి, రమేష్, దిలీప్ కుమార్, మళ్ల బుల్లిబాబు, పలకా రవి, ఆళ్ల నాగేశ్వరరావు, రమేష్, రాము, చవితిని కాంతం, రాజాన సతీష్, బొండా వాసు తదితరులు పాల్గొన్నారు.

# అండిభలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలి

**- ప్రజలు, సీపీఎం నేత సుడిపల్లి కొండలరావు డిమాండ్**



అరకులోయ : విశాఖ మన్యం అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, అండిభ పంచాయితీలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ మండల నాయకులు సుడిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో అండిభ పంచాయితీ ప్రజలు, యువత ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ చీకుమద్దుల పంచాయితీ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి కొండలరావు మాట్లాడుతూ అండిభ పంచాయితీ లోని 6 గ్రామాలకు సెల్ టవర్ లేకపోవడంతో బయట ప్రపంచంలో జరిగే విషయాలు, సమస్యలు, న్యూస్, ప్రభుత్వ పథకాలు, ఎంట్రన్స్ పరీక్షలు, కొత్త నోటిఫికేషన్లు వివరాలు వంటి విషయాలు తెలియటం లేదని, దీంతో చదువుకున్న నిరుద్యోగ యువత బాధలు వర్ణనాతీతం అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అరకు ఎమ్మెల్యే, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా కలెక్టర్ లు స్పందించి సెల్ టవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అండిభ, అడపా రాయి, కొత్తూరు, నక్క గొయ్యి, కంచురాయి, బంగారు బుడ్డి తదితర గ్రామాల యూత్ ప్రజలు పాడి సన్యాసిరావు, మూర్తి, సత్యనారాయణ, రాజు, శ్రీను, నాయుడు పెద్ద సంఖ్యలో ప్రజలు యూత్ పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సాంస్కృతిక విశేషం

ఆయా కాలాల ప్రజల అనుభవాల, భావాల, అభిరుచుల, ఇష్టానిష్టాల, సుఖదుఃఖాల, భౌతిక ఆధ్యాత్మిక విషయాల సంపుటీకర ణమే సాహిత్యం. సాహిత్యంలో అంతర్భాగాలైన పదజాలం, సామెతలు, కవిత్వం ప్రతిదానిలోను ఏదో కొంత సాంస్కృతిక విశేషం లభించవచ్చు. కాలపరిణామంలో, ఆచార సంప్రదాయాల్లో, జీవన సరళిలో ఎన్నోరకాల మార్పు లు చోటుచేసుకోవచ్చు. కొన్ని పూర్తిగా పోవచ్చు. పాక్షికంగా మారవచ్చు. కొత్తవి ప్రారంభం కావచ్చు. వీటికి పరిసర ప్రాంతీయ భాషా సాహిత్య మత వ్యాపార సంబంధాల హేతువు కావచ్చు. దాడులు కావచ్చు. పాలకసంస్కృతి ఆచారాల అనుకరణలు కావచ్చు. సాహిత్యం సంస్కృతీపరిణామాల అవగాహనకు ఆధారభూతంగా ఎలా నిలుస్తుందో వైవిధ్యభరితమైన అంశాలు మచ్చుకు కొన్ని.. ఈ పిల్ల పదహారణాల తెలుగు అమ్మాయి. పిల్ల పదం ఏనాటిది? శాతవాహన కాలంనాటి గాథాసప్తశతిలో తొలిసారి కనిపిస్తుంది. అంతకుముందే జన వ్యవహారంలో నిత్యం వాడుకలో ఉన్న పదం. అంటే ఒక పదం వెనుక వేల ఏళ్ళ చరిత్ర ఉన్నట్లే కదా. మరి పదహారణాల తెలుగు అమ్మాయి అని ఎందుకనాలి? పదిహేడు అనవచ్చు. పద్నాలుగు అనవచ్చు, 20 అణాలు అనవచ్చు కదా! నిజాం కాలంలో ఉన్న ద్రవ్య మారకం ఇది. అణా అంటే ఆరు పైసలు. 16 అణాలు అంటే 96 పైసలు. నిజాంకాలంలో 96 పైసలే రూపా యి కింద లెక్క. బ్రిటిషాంధ్రలో నూరుపైసలకు రూపాయి. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు నిజాం రుపీ ని బ్రిటిష్ రూపాయిని సమానం చేశారు. అయితే జనంలో సెంట్ పర్సెంట్ (నూటికి నూరుశాతం) అనే దగ్గర పదహారణాలు అనే జాతీయమే వాడుకలో ఉంది. మనం 25 పైసలకు చారాణా (24 పైసలు) అనీ, 50 పైసలకు (48) ఆఠాణా, 75 పైసలకు (72) బారాణా అనీ వ్యవహారానికి వాడుతూ సర్దుకున్నాం. ఇది చరిత్రలోని ఒక పరిణామానికి సాక్ష్యం. ఈ రోజు పెళ్ళిలో మాంగల్యధారణ అన్నది ప్రధానాంశం. నిజానికి ముహూర్తం అంటే నిర్దేశిత సమయమేం కాదు. దాదాపు 40 నిమిషాలు ఉంటుంది. పురోహితులు సరిగ్గా మధ్యలో ముహూర్తం పెడతారు. మన సౌకర్యం కోసం కాస్త అటూ ఇటూ అయినా పరవాలేదు. ఆ మూహుర్తంలో కూడా జిలకర బెల్లం పెట్టడమే ముఖ్యం తప్ప మాంగల్యధారణ కాదు. జిలకరబెల్లం, సప్తపది, హోమం ఇవే పెళ్ళికి మూలం. మాంగల్యధారణ తర్వాత కాలంలో వచ్చిన దాక్షిణాత్య ఆచారం. దీని కాలం ఎప్పటిది అని తెలుసుకోవాలంటే సాహిత్యాధారం తోడ్పడుతుంది. తిక్కన.. ఉత్తరాభిమన్యుల వివాహంలో తలంబ్రాలు పోసుకోవడాన్ని వర్ణించాడే తప్ప మాంగల్యధారణ వర్ణించలేదు. పోతన భాగవతంలో..

మ్రింగెడువాడు విభుండని
మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్
మ్రింగుమనె సర్వమంగళ
మంగళ సూత్రంబు నెంతమది నమ్మినదో (భాగవతం.8-241)

అని స్పష్టంగా మాంగల్యధారణను చెప్పాడు. అంటే తిక్కన నాటికి లేకుండా పోతనకాలం నాటికి మధ్యలో ఈ ఆచారం వచ్చి స్థిరపడిందని ఊహించాలి. లలితా సహస్రనామం అందరూ పారాయణం చేస్తుంటారు. బ్రహ్మాండ పురాణం ఉత్తరభాగంలో లలితాసహస్రనామం ఉంది. అందులో కామేశబద్ధమాంగల్య సూత్రశోభిత కంధరా అని వస్తుంది. శివుడు పార్వతిమెడలో మంగళసూత్రం కట్టాడని భావం. బ్రహ్మాండ పురాణం గుప్తుల కాలంలో రాయబడిందంటారు. మరి అప్పుడు ఈ ఆచారం ఉందా? ఉన్నట్లు ఆధారాలు లేవు. ఎవరో భక్తాగ్రగణ్యుడు లలితాసహస్ర నామాన్ని బ్రహ్మాండపురాణంలో దూర్చడంలో విజయం సాధించాడు. ఇలా మధ్యలో చేర్చిన వాటిని ప్రక్షిప్తాలని పిలుస్తాం.

చేతులారంగ శివుని పూజింపడేని -
నోరునొవ్వంగ హరికీర్తి నుడవడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపు చేటు..

అందరికీ తెలిసిన పోతన పద్యం ఇది. సాధారణంగా అర్థం చెప్పేస్తారు. కాని ఇందులో ఒక సంస్కృతీ విశేషాన్ని పోతన నిక్షిప్తం చేశాడని గమనిస్తే మరింత ఆనందం కలుగుతుంది. అభిషేకప్రియుడు శివుడు, కనుక శివాలయానికి వెళ్ళి శివుని నెత్తి మీద నీళ్లు పోయాలి. ఎందుకు గరళతాపహరణార్థం. అది చేతులారంగ చేయాల్సిందే. విష్ణువు సంకీర్తన ప్రియుడు. అందుకే విష్ణువుకు సుప్రభాతాలు, సహస్రనామాదులు ఉంటాయి. అవన్నీ నోరు నొవ్వంగ చేయాల్సిందే. చేతులారంగ శివుని పూజింపడేని.. నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని.. అంటే అభిషేకప్రియుడు శివుడు. సంకీర్తన ప్రియుడు విష్ణువు. నమస్కారప్రియుడు సూర్యుడు. స్మరణప్రియుడు దత్తాత్రేయుడు. ఆయాదేవతల అభీష్టాల ప్రకారం పూజిస్తేనే మన అభీష్టాలు నెరవేరుతాయి.

## 46వ వార్డులో 2వరోజు వైయస్సార్ ఆసరా వారోత్సవాలు



తాటిచెట్లపాలెం : జివియంసి 46వ వార్డు మధుసూదన్ నగర్ లో వైఎస్ ఆర్ ఆసరా వారోత్సవాలు వార్డు అధ్యక్షుడు కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో శనివారం రెండోరోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి - పరిపాలన ను ఆదర్శంగా తీసుకొని మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఆనాడు ఆడపడుచులందరికి మాట ఇచ్చారని, దానికి కొనసాగింపుగా శనివారం అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా పథకం ప్రారంభించారని న్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి - సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, వైఎస్ఆర్ సిపివింగ్ జెనరల్ సెక్రటరీ గర్బాపు, అనిల్,శర్మ,సచివాలయ అడ్మిన్ శ్రావణ్, మహిళా పోలిస్ అధికారిణి ఉమామహేశ్వరి, సిఓ.వరలక్ష్మి, ఆర్పిలు బాల, గంగా భవాని, వలంటీర్లు, మరియుడ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయిస్ సంక్షేమం కోసం పూర్తి సహాయం ఉంటుంది

### మంత్రి అవంతి



విశాఖపట్నం : గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా తరపున రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ ను విశాఖపట్నం జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయ్ యూనియన్ ప్రెసిడెంట్ పి జె గణేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి వి కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ వెంకట్, జిల్లా కో ఆర్డినేటర్ లు ఈ. పవన్ కుమార్, జె, శ్రీలక్ష్మి గౌరవపూర్వకం గా కలవటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సంక్షేమం కోసం తమ నుండి సహకారం ఉంటుందని తెలిపారు.

అనంతరం వైజాగ్ నార్త్ వైస్సార్సీపీ కన్వీనర్ కె కే రాజుని ప్రెసిడెంట్ పి జె గణేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి వి కిరణ్ కుమార్, జనరల్ సెక్రటరీ వెంకట్, జిల్లా కో ఆర్డినేటర్ లు ఈ. పవన్ కుమార్, జె, శ్రీలక్ష్మి గౌరవపూర్వకం గా కలవటం జరిగింది. ఈ సందర్భంగా కే కే రాజు గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సంక్షేమం కోసం తమ నుండి సహకారం ఉంటుందని తెలిపారు



## సమయం కవి

### జీవితం

వర్తమానంలో జీవిస్తూ
భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటూ
ఆశావహ దృక్పథంతో సాగడం ఆవశ్యం
ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు
ప్రణాళికలు, కార్యాచరణ, పట్టుదల,
క్రమశిక్షణ, ముందుచూపు అత్యావశ్యకం
మనోభావాలలో చైతన్యం
ఆలోచనలలో నూతనత్వం
ప్రవర్తనలో దివ్యత్వం
సంబంధిత రీతిలో ఆదర్శవంతమైన
నూతన నిర్ణయాల రూపకల్పన
భిన్నత్వంలో ఏకత్వం
జాతీయ సమగ్రత, సర్వజీవ సమానత్వం
ఉల్లాస, ఆనందభరితమైన జీవితం
అందరి లక్ష్యం, గమ్యం, ఆశయం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: ఏకాదశి రా.10.53; పునర్వసు ప.1.22; రా.వ.9.21ల 10.57.

ఆదివారం 13-09-2020

**మేషం** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా బయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకుపోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది. **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పుటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

## ఘనంగా వైయస్ఆర్ ఆసరా వారోత్సవాలు




భీమిలిపట్నం : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం గిడిజాల లో వై యస్ ఆర్ ఆసరా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా డ్వాక్రా మహిళా స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగింది. భీమిలీ నియోజకవర్గ వ్యాప్తంగా 3631 సంఘాలకు 37891 సభ్యులున్నారని మొదటివిడతగా 30 కోట్ల రూపాయలు విడుదలైనట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం తో పాటు మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. అంతేకాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమం ఫలాలను అందిస్తున్నారని అన్నారు. అవినీతి లేని పాలన అందించటం, మహిళలకు రక్షణ కల్పించటం కోసం దిశ చట్టాన్ని చేశారన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టరు గోవిందరావు, ఆర్డిఒ పెంచల కిషోర్ పలువురు అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్ట్ నాయుడు ను పరామర్శించిన కె కె రాజు



అక్కయ్యపాలెం : విశాఖ నగర వాజి న్యూస్ ఛానెల్ వీడియో జర్నలిస్ట్ నాయుడు ఇటీవలే ప్రమాదానికి గురయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకుని తక్షణమే స్పందించిన వై కా పా ఉత్తర నియోజికవర్గ సమన్వయకర్త కె కె రాజు 26వ వార్డు లో అక్కయ్యపాలెం ఉన్న వీడియో జర్నలిస్ట్ నాయడు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

నాయుడు ఆరోగ్య పరిస్థితి ని అడిగి వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో వైయస్అర్ అసరా

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ హాజరు



పరవాడ : పరవాడ మండలం నాయుడు పాలెం పంచాయతీ లో వై.ఎస్.ఆర్ ఆసరా వారోత్సవాలు లో భాగంగా రెండవ రోజు శని వారము నాయుడు పాలెం పంచాయతీ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరైముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మాట్లాడుతూ...

ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి చెప్తూ,మన ముఖ్య మంత్రి మనసున్న నాయకుడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేసిన విషయాలు గురించి చెప్పారు. మహిళా సాధికారత కోసం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి మహిళ అక్కచెల్లెళ్ళు ను సామాజికంగా, ఆర్థికంగా శక్తి వంతులను చెయ్యడం కోసం, వై.ఎస్.ఆర్ చేయూత వంటి అద్భుత పథకం తో మహిళ స్వావలంబనకు మార్గం నిర్దేశించా రన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మరో అడుగు ముందుకు వేసి, వై.ఎస్.ఆర్ ఆసరా పథకం ద్వారా, రాష్ట్ర వ్యాప్తంగా 8.71 లక్షల స్వయం సహాయక సంఘాలకు, ఆ సంఘాలలో ఉన్న మొత్తం మహిళలు సంఖ్య 87.74 లక్షలు, నాలుగు విడతల గా మహిళ అక్కచెల్లెళ్ళు ఖాతాలలో 27,168 కోట్లు రూపాయలు మొత్తం లో 4వ వంతు శనివారము జమ చెయ్యడం జరిగింది అని చెప్పారు.

అలాగే నాయుడు పాలెం గ్రామ సంఘాల సంఖ్య 87. అలాగే పంచాయతీ కి వచ్చిన రుణమాఫీ రూ:317.02 లక్షల రూపాయలు. అలాగే పరవాడ మండలం మొత్తం మీద మొదటి విడత రుణమాఫీ రూ: 12 కోట్ల 93 లక్షల 98 వేలు రూపాయలు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పీ.ఎస్ రాజు, ఎపిఎమ్ సాయి రమేష్, నాయుడు పాలెం మాజీ ఎం.పీ.టీ.సీ కుండ్రపు సీతారామయ్య, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, గెడ్డం ఉమా, మాజీ వైస్ ఎం.పీ.పీ చింత కాయల ముత్యాలు, మండల యూత్ ప్రెసిడెంట్ పేదిశెట్టి శేఖర్, గొర్లి గోపీ, వెన్నెల సన్యాసిరావు, బురద రాజు, బోండా కనకరావు, బుసా అప్పలరాజు, పెద్దింటి తాతాజి, కన్నూరు నేస్తలు, బండారు కృష్ణారావు, కోన రామారావు, బంధం నాగేష్, బొడ్డపు చిన్నారవు, వెన్నెల సన్యాసిరావు, వెన్నెల అప్పారావు, వి.ఓ.ఏ.లు, డ్వాక్రా సి.సి.లు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు, వాలంటీర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధానంలో శనివారం దశమి కావడంతో శ్రీ సత్య దేవుని ప్రాకార సేవ ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తు లను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించి, ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణ, మంగళ వాయిద్యాల నడుమ,తూర్పు రాజ గోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకుడు చిట్టెం గోపి, పరిచారకుడు ఘంటసాల సతీష్, ఆలయ ఏఈవో భ్రమ రాంబ, సూపరిం టెండెంట్ లక్ష్మణ స్వామి,టెంపుల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రత్యేక హెూదా కోసం పార్లమెంట్‌లో పోరాడండి

## ఎంపీ ఎంవివికి ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ డిమాండ్



మద్దిలపాలెం : రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు సాకే శైలజానాథ్ పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ సంయుక్తంగా విశాఖ నగర కాంగ్రెస్ సహకారంతో పిలుపునిచ్చి ప్రత్యేక హెూదా అంశాన్ని పార్లమెంటులో గట్టిగా ప్రస్తావించాలని ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రత్యేక హెూదా తెస్తాం అని మాట ఇచ్చి ఇప్పుడు ఆ అంశాన్ని పట్టించుకోక పోవడం వలన బిజెపి గవర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని గంగపాలు చేసిందని, కాబట్టి వైఎస్ఆర్ సీపీ ఎంపీలు పార్లమెంటులో ప్రత్యేక హెూదా కోసం పోరాటం చేయాలని గుర్తు చేస్తూ శనివారం ఉదయం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ కార్యాలయంలో కలిసి లేఖ అందజేయడం జరిగింది ..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఎ నారాయణరావు తో పాటు యువజన కాంగ్రెస్ నాయకుడు శివకుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు తేజ మహిళ కాంగ్రెస్ నాయకురాలు పి సునంద దేవి ..సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్రావు.. పీసీసీ కార్యదర్శి సోడా దాసి సుధాకర్ కస్తూరి వెంకట్రావు వైయస్ జగన్ మోహన్ రావు పరదేశి. శ్రీనివాసన్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా జగదాంబ దగ్గర ఉన్నట్టు కాంగ్రెస్ కార్యాలయంలో ఈ లేఖను విడుదల చేయడం సమావేశం కూడా జరిగింది.

# రవాణా, పర్యాటక సంస్కృతి కమిటీ సమావేశంలో ఎంపీ మాధవి



సమావేశంలో ఎంపీ మాధవి

కొయ్యూరు : సహజ సిద్ధ ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకట్టుకునే గిరిజన ప్రాంతాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అరకు ఎంపి గొడ్డేటి మాధవి సూచించారు. ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో జరిగిన రవాణా, పర్యాటక సంస్కృతి కమిటీ సమావేశంకు ఆమె హాజరయ్యారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని నేటి తరానికి తెలియపరచడానికి, అదే విధంగా గిరిజన సంస్కృతిని ముందుకు తీసుకొని వెళ్లే విధంగా కార్యాచరణను చేపట్టాల్సిందిగా కమిటీ చైర్మన్‌ను కోరడం జరిగింది.

రవాణా వ్యవస్థను మెరుగుపరిచే విధంగా మన ప్రాంతానికి మరిన్ని నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పర్యాటక, రవాణా, సంస్కృతి కమిటీ ద్వారా కోరారు.



అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్ లోగల కె.ఆర్.యం కోలనీ-1 అంగన్వాడీ కేంద్రం లో సిడిపిఓ కె.యల్.ఆర్.కె కుమారి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి, కార్యకర్త ఆర్.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో మొల్లి లక్ష్మీ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు బాల సంజీవని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్త సుబ్బలక్ష్మి మాట్లాడుతూ మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల మాతాశిశు మరణాలు తగ్గించవచ్చని, మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వచ్చని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సి.హెచ్ అలేఖ్య, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయడంలో డిపో మేనేజర్ విఫలం

## ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



డిపో లో ధర్నా చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఆర్టీసీ ఉద్యోగులు సంఘం నాయకులు

నర్సీపట్నం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో తాము 104 మంది సభ్యులతో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నర్సీపట్నం నూతన కమిటీని ఎన్నుకున్నామని సంఘ అధ్యక్షులు గోవిందు సెక్రటరీ ఈ దాసు విలేకరులకు తెలిపారు. కరోనా వచ్చినప్పటినుండి కష్టతరమైన డ్యూటీలు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ లో ఉన్న సభ్యులకు వేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నైట్ డ్యూటీలు, లేట్ గా వచ్చే డ్యూటీలలో దళిత మహిళలకు వేయడం వంటివి చేసి వేదనకు గురి చేస్తున్నారన్నారు .ఇదే విషయమై సమస్యలు తెలిపేందుకు వెళ్లగా మీ అసోసియేషన్ తో మాట్లాడమని, మీ వినతులు స్వీకరించమని గాని, పరిష్కరించమని మాకు పై నుంచి ఆదేశాలు లేవని డిఎం చెప్పడం అన్యాయమన్నారు. ఎంప్లాయిస్ యూని యన్, యన్‌యంయూ, నాయకులతో కుమ్మక్కై తమ అసోసి యేషన్ పై విషం వెళ్లగక్కుతున్నారన్నారు. ఇదే విషయమై విశాఖ పట్నం రీజినల్ మేనేజర్ కు వారు ఒక లేఖ రాశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన వ్యక్తం చేస్తామని వారు తెలిపారు.

రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయడంలో డిపో మేనేజర్ ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో అర్థం కాలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో హానరబుల్ సెక్రటరీ వి.దేముడు, వైస్ ప్రెసిడెంట్ కే.చిన్నా, ఆర్ తమ్మయ్య,జి. చిరంజీవి యస్ కళ్యాణం, కె ఏ రావు తదితరులు ఉన్నారు.

# బీజేపీలోకి పలువురు చేరిక

## కండువావేసి పార్టిలోకి ఆహ్వానించిన బొద్దపు





పరవాడ : మండల కేంద్రమైన పరవాడ పైడి మాంబ అలయం వద్ద జరిగిన జల్లా అధ్యక్షులు ఆదేశాలు మేరకు మోడీ జన్మదినం మరియు ధీనదయాల్ గాంధీ జయంతి సందర్భంగాచేయు కార్యక్రమాలు గురించి చర్చించడమైనది.ఈ కార్యక్రమంలో ధర్మరాయుడుపేట, రావాడకు చెందిన నాయకులు పెద్దయెత్తున భాజాపా పార్టీలో చేరడమైనది. వీరందరికీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల అప్పారావు,పెందుర్తి కో-కన్వీనర్, మాజీ జెడ్పీటిసి సభ్యులు బొద్దపు వెంకటరమణ. చేతులు మీదుగా ఖండు వావేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ ప్రసాద్, యస్.సోమి నాయుడు, వీరునాయుడు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో మేడపాటి రవీంద్ర సమక్షంలో పలువురు బీజేపీలో చేరిక



భీమునిపట్నం : విశాఖ బీజేపీ నగర కార్యాలయంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర సమక్షంలో బీజేపీ పద్మనాభం, ఆనందపురం& భీమిలి మండ లాల కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు, బీజేపీ విశాఖ నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై జీవీఎంసీఒకటవ వార్డు నుంచి పది హేను మంది యువ నాయకులు బీజేపీ లో చేరారు.చేరిన వారిలో అయినాడ మాధవ, సంకురుభుక్త దుర్గా ప్రసాద్, లింగాల అసిరి రాజు, బురుడి విజయ్ కుమార్, పొట్నూరి హరి గంగాధర్, బోనుల అనిల్ కుమార్ లు ఉన్నారు. ఈ సందర్భంగా మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ మోడీ చేపడుతున్న పథకాలను వార్డులలో అందరికీ వివరించాలని చెప్పారు.

## 28వవార్డు గౌరిస్ట్రీట్ సచివాలయంలో వైభవంగా వైఎస్సార్ ఆసరా కార్యక్రమం



విశాఖపట్నం : జీవీఎంసీ 3వ జోన్ 28 వార్డ్ గౌరిస్ట్రీట్ సచివాలయం లో జరిగిన వైస్సార్ ఆసరా కార్యక్రమం వైభవం గా ప్రారంభం అయింది. లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు గౌరవ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేయు కున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు పాచిరిపల్లి రాము, లక్ష్మి, వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపికృష్ణ, జీవీఎంసీ రత్నం, గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడ రేషన్ విశాఖపట్నం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.వి.కిరణ్ కుమార్, సెక్రటరీలు జాన్ బాబు, రాజు వాలంటీర్స్ చైతన్య, గుణవతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో ఎస్‌బిఐ మేనేజర్ రాజేష్ మృతి



గొలుగొండ : గొలుగొండ మండలం ఎఎల్‌పురం గ్రామంలో ఎస్‌బిఐ మేనేజర్‌గా పని చేస్తున్న పి.రాజేష్ కరోనా తో శనివారం మృతి చెందారు. గడిచిన 16 నెలలుగా బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వ హిస్తున్నారు. గత వారం రోజుల క్రితం కరోనా పాజిటివ్ వచ్చింది. అప్పటి నుంచి కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎట్టకేలకు ఉద్యోగోన్నతులు

విజయనగరం : వాణిజ్యపన్నుల శాఖ విజయనగరం డివిజన్ పరిధిలో ఎట్టకేలకు ఎగ్జిక్యూటివ్ ట్యాక్స్ అసిస్టెంట్ల(జూనియర్ సహాయకులు)కు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్(సీనియర్ సహాయకులు)గా ఉద్యోగోన్నతులు కల్పించారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు.

## సత్యదేవుని దర్శించుకున్న బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దర్శనార్థం బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా. లక్ష్మీనారాయణ శనివారం శ్రీ సత్య దేవుని సన్నిధికి చేరుకున్నారు. ముందుగా ఆయనకు దేవస్థానం పిఆర్వో కొండలరావు,ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, కామర్స్ చిరంజీవి, పడాల నాగు మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ ఆసరా వారోత్సవాలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక గ్రామ సచివాలయం నందు ప్రత్తిపాడు శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్ఆర్ ఆసరా వారోత్సవాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టిబత్తులు.కుమార్ రాజా, దడాల సతీష్, సింగంపల్లి రాము, సచివాలయం కార్యదర్శులు రామ్ శ్రీనివాసరావు మరియు డ్వాక్రా ఏపీఎం నాగేశ్వరరావు వెలుగు సిసి నాగవరలక్ష్మి తదిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ డ్వాక్రా వారోత్సవాలు 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామ్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల యానిమేటర్స్,డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని గుళ్లు తిరిగినా ఆయన పాపాలు పోవు

మొదటిపేజీ తరువాయి

ఘటన కేసును సీబీఐకి అప్పగించాం. దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా కఠిన చర్యలు తప్పవు. 40 దేవాలయాలను కూల్చేసిన చరిత్ర చంద్రబాబుది. ఆయన హయాంలోని భూ దోపిడీని ఎందుకు ప్రశ్నించరు?. చేయని తప్పులను కూడా ప్రభుత్వానికి అంటగడుతున్నారు. ఇలాంటి దుర్మార్గపు పనులను ఎవరూ సమర్థించొద్ద''ని అన్నారు.

అంతర్వేది ఘటనలో నిజాలను నిగ్గు తేల్చేందుకు.. ప్రభుత్వమే నేరుగా సీబీఐ విచారణకు ఆదేశించింది. ఇంకా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటు. చంద్రబాబు జూమ్‌లో కూర్చుని ప్రజలను రెచ్చగొడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఏమో ఫామ్‌హౌస్‌లో కూర్చుని కబుర్లు చెప్తుంటాడు. ఇక బీజేపీ నాయకులు సరేసరి. నేను నేరుగా చంద్రబాబును, బిజేపిని, జనసేనను ప్రశ్నిస్తున్నా. దేవాలయాలకు సంబంధించిన రథాలు తగలబడటం దురదృష్టకరం, అది ఎవరి ప్రభుత్వంలో జరిగినా తప్పుగానే భావించాలి. ఇన్ని నీతులు చెబుతున్న చంద్రబాబు నాయుడు గారు.. మీ పాలనలో, మీరు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, బీజేపికి చెందిన మాణిక్యాలరావుగారు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు, 19.10.2017 న పశ్చిమగోదావరి జిల్లా కె. పెంటపాడు గోపాలస్వామి ఆలయంలో 70 ఏళ్ళ చరిత్ర గల రథం దగ్ధమైంది. అదికూడా అప్పటి దేవాదాయ శాఖా మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న తాడేపల్లిగూడెంకు అతి దగ్గరలో ఉన్న ఊళ్ళో ఆ ఘటన జరిగింది. ఆసమయంలో జనసేన కూడా ఆ ప్రభుత్వంలో భాగస్వామి. చంద్రబాబు హయాంలో రథం దగ్ధం ఘటనపై.. సాక్ష్యాధారాలతో సహా వివరించిన మంత్రి వెల్లంపల్లి. ఆ తర్వాత చారిత్రక ఆ రథం ఏ విధంగా అగ్నికి ఆహుతయిందో వీడియోలు ప్రదర్శించిన మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్. 2017 అక్టోబరు 19న పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం కె. పెంటపాడు గ్రామంలో శ్రీ గోపాలస్వామి ఆలయంలో చారిత్రక దివ్య రథం దగ్ధమైన విషయం వాస్తవమా.. కాదా..ఆ రథం దగ్ధం.. అంతర్వేది తరహాలో ఏ అర్థరాత్రో, అందరూ నిద్రపోయే సమయంలోనో జరగలేదు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో దగ్ధమైంది. ఆరోజు ఘటన జరిగిన సమయంలో సాయంత్రం 5.22 నుంచి రాత్రి 7.07 వరకు రెండు గంటల పాటు దేవాలయంలో సీసీ కెమెరాలు పని చేయని మాట వాస్తవమా... కాదా..? ఇవన్నీ దాచేస్తే దాగేవి కాదు చంద్రబాబూ...మీ ప్రభుత్వం హయాంలో దేవాదాయ శాఖ అధికారులు ఇచ్చిన కంప్లైంట్ కాపీ ఇది. ఎఫ్ఐఆర్ కట్టి చేతులు దులుపుకున్నారు. ఏ ఒక్కరి మీద అయినా చర్యలు తీసుకున్నారా.. ? లేదు. 70 ఏళ్ళ చరిత్ర ఉన్న రథం దగ్ధమైతే.. కనీసం ప్రభుత్వమే ముందుకు వచ్చి కొత్త రథం చేయించిందా.. అంటే లేదు. చివరికి ప్రభుత్వం కొత్త రథాన్ని ఏర్పాటు చేయటానికి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకపోవడంతో.. ప్రజలే చందాలు వేసుకుని కొత్త రథాన్ని ఏర్పాటు చేసుకున్నది నిజం కాదా..? అదే ఈ ప్రభుత్వం అంతర్వేది ఘటనలో రూ. 95 లక్షలు మంజూరు చేసి ఫిబ్రవరి నాటికి కొత్త రథం సిద్ధం చేస్తుంది. ఆ ఘటన జరిగినప్పుడు.. రెండు గంటలపాటు సీసీ కెమెరాలు ఆపేసి.. మరి రథాన్ని తగలబెట్టించిన చరిత్ర మీదా..?- ఆరోజు ఈ ఘటనపై సీబీఐ విచారణ ఎందుకు జరిపించలేదు. సీబీఐ విచారణ జరిపించాలని ఇప్పుడు ఆందోళనలు చేస్తున్న పార్టీలు ఎందుకు అడగలేకపోయాయి.. అంటే టీడీపీ-బీజీపీ-జనసే భాగస్వామ్యంగా ఉన్న ప్రభుత్వంలో రథాలు తగలబడితే.. వాటిని పట్టించుకోరా.. ఇదెక్కడి న్యాయం..? ఆరోజు రథం దగ్ధమైతే ఏ ఒక్కరి మీద అయినా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు ఎందుకు..? కనీసం ఈవోని కూడా సస్పెండ్ చేయలేదు.. ఆ రథానికి ఇన్సూరెన్స్ లేదు.. రథానికి అసలు షెడ్డే లేదు.. ఇన్ని నిర్లక్ష్యాలు ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది.. అంటే శూన్యం. సున్నితమైన మతపరమైన అంశాలను రాజకీయం చేయటం ఇష్టంలేకే.. ఆరోజు ప్రతిపక్షంగా మేం ముందుకు వెళ్ళలేదు.

2017 లో జరిగిన రథం దగ్ధం ఘటనకు ఎవరు బాధ్యత తీసుకుంటారు...? చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేస్తారా..? బీజేపి అధ్యక్షుడు సోము వీర్రాజు రాజీనామా చేస్తారా, లేక జనసేన పార్టీ వదిలేసి పవన్ కళ్యాణ్ రాజకీయాల నుంచి తప్పుకుంటారా.. ? వీరికి భాద్యత లేదా..? ఆ ఘటనకు ఎవరు భాద్యత వహిస్తారు..?

- జగన్ మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత.. దేవాలయాలను, దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు అనేక మార్పులు తీసుకొస్తూ, గతంలో చేసిన తప్పులన్నీ సరిచేసుకుంటూ, చంద్రబాబు హాయంలో అన్యాక్రాంతమైన భూములను కాపాడుతున్నాం. ఇవేవీ మీ కళ్ళకు కనిపించటం లేదా.. ? మంచిని మంచి అనటానికి మీకెందుకు మనసు రావటం లేదు..?

గతంలో తన హయాంలో జరిగిన రథం దగ్ధం విషయంలో చంద్రబాబు ఇప్పటికైనా నోరు విప్పాలి. బీజేపి, జనసేన కూడా నోరు విప్పాలి. పవన్ కళ్యాణ్ ఫామ్‌హౌస్‌లో కూర్చుని దీపాలు వెలిగించడం కాదు, నల్లబ్యాడ్జీలు పెట్టుకోవడం కాదు. చంద్రబాబును వెంటనే ప్రతిపక్షనేత పదవికి రాజీనామా చేయమని అడగండి పవన్ కళ్యాణ్ గారూ.. మీకు నైతిక భాద్యత లేదా..? చంద్రబాబు నాయుడుకు దేవుడు అంటే భయం, భక్తీ రెండూ లేవు. ఇందుకు కొన్ని ఘటనలను మీ ముందు ఉంచుతున్నాం.చంద్రబాబు పాలనలో 20 వేల ఆలయాలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. దేవాలయాల్లో కనీసం నైవేధ్యం పెట్టే దిక్కు కూడా లేకుండాపోయింది. తిరుమలలో వేయికాళ్ళ మండపం దగ్గర నుంచి.. కృష్ణా పుష్కరాల సమయంలో విజయవాడలో 39 పురాతన ఆలయాలను ప్రభుత్వమే కూల్చివేసింది. టీడీపీ నాయకుడు బుద్ధా వెంకన్న ఇంటిని కాపాడటం కోసం.. కృష్ణుడి గుడిని, గోశాలను కూల్చివేశారు. తిరుమలలో పోటు గదులను మూసివేసి.. వాటిలో తవ్వకాలు జరిపారు. దుర్గమ్మ గుడిలో అర్ధరాత్రి తాంత్రిక పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి, సింహాచలం, పెందుర్తి ఆలయల దగ్గర భైరవ దేవాలయంలో క్షుద్ర పూజలు జరిగాయి. ఆలయాలపై చంద్రబాబు ప్రభుత్వం నియమించిన పాలక మండళ్ళ పెత్తనం అధికమై, వేధింపులు తట్టుకోలేక అర్చకులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

అర్చకులకు వంశపారపర్యమైన హక్కులు కల్పించమంటే.. గొంతెమ్మ కోర్కెలు కోరవద్దని అర్చకులను అవమానించాడు. ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలు బంద్ అయ్యాయి. ఆలయ వ్యవస్థను నిర్వీర్యం చేసి 30-87 దుష్ట చట్టాలను చంద్రబాబు అమలు చేశారు. అమరావతి సదావర్తి భూములతో సహా.. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల భూములను మింగేశారు. విశాఖలోని సంపత్ వినాయక ఆలయంతో సహా పలు దేవాలయాలను దేవాదాయ శాఖ పరిధి నుంచి తప్పించి టీడీపీ అస్మదీయులకు రాసిచ్చారు. "పాపం చేసిన వారే అయ్యప్పస్వామి వారి దీక్ష చేస్తుంటారు. తప్పులు చేసే వారే గుడులకు వెళతారు. అయ్యప్ప దీక్షల సమయంలో 40 రోజులు మద్యం అమ్మకాలు తగ్గిపోతున్నాయి.." అంటూ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడే. టీడీపీ హయాంలో విజయవాడ కనకదుర్గమ్మ వారి గుడిలో ఆఖరికి చీరలు కూడా ఎత్తుకెళ్ళారు. పాలకమండలి సభ్యులు, అర్చకులకు వంశపారంపర్య అర్హత తీసేశారు.

## మద్యంతో పాటు కారు స్వాధీనం



అచ్యుతాపురం : మద్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం జంక్షన్ లో కారును ఆపి తనిఖీ చేయగా 36 ఫుల్ బాటిల్స్ ను, నర్సింగబిల్లి గ్రామనికి చెందిన ఎస్ కుమార రాజా, పి శ్రీను లను అదుపులోకి తీసుకుని కారును స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ జి లక్ష్మ ణ రావు తెలిపారు.

# అక్రమ చేపలు చెరువులపై చర్యలు తీసుకోవాలి

- దేవదాయ భూములు సైతం,అక్రమ చేపలు పెంపకానికి లీజులు - చేపలు పెంపకానికి రైవాడ నీరు వినియోగం

- విజిలెన్సు అధికారులుచే దర్యాప్తుకు సిపిఎం డిమాండ్







- చెరువులో వేసిన వ్యర్ధాలు చూపుతున్న రైతులు - సాగునీటిని చేపల చెరువుకు పెడుతున్న దృశ్యం - వ్యర్థాలు చెరువులో వేసే యంత్రం




అక్రమ చెరువులు పరిశీలిస్తున్న సిపిఎం నాయకుడు వెంకన్న

దేవరాపల్లి : మండలంలోని అక్రమ చేపలు చేరువులుపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. విష బరితమైన చేపలు చెరువులపై దర్యాప్తును విజిలెన్స్ అధికారులకు అప్పగించాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సిపిఎం నాయకులు, బాధిత రైతులతో కలిసి మండలంలోని కలిగోట్ల, కొత్తపెంట, తారువ, దేవరాపల్లి, సంజీవపురం, ములకలాపల్లి, పెదనందిపల్లి గ్రామాల్లో పర్యటించి చేపలు చేరువులు వలన స్థానికులు పడుతున్న ఇబ్బందులను, వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడ లేని విదంగా దేవరాపల్లి మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా దాదాపు ఐదు వందల ఎకారాల్లో మూడు పంటలు పండే భూములను రైతులకు డబ్బులు అశచూపించి, వ్యర్థపదార్ధాలతో నిషేదించిన చేపలు పెంపకం జరుగుతుందన్నారు. క్రిష్ణా, గుంటూరు, అమలాపురం, ప్రాంతాల నుంచి బడా వ్యాపారులువచ్చి అక్రమంగా చేపలు చేరువులు తవ్వకాలు చేపట్టారని తెలిపారు. ఈ ప్రాంతంలో రైవాడ ప్రాజెక్టు నీళ్ల అనువుగా ఉండటం వలన రైతులు పంట పోలాలుకు అందవలసిన నీళ్లను ఇరిగేషన్ ఆదికారులుకు మామ్ముళ్ళు ముట్ట చేప్పి చేపలు చేరువులకు నీళ్ళు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ చేపలు చె రువుల్లో చేపలు పెంపకానికి చికెన్, పశు మాంసం, వ్యర్థం పదార్ధాలును పట్టణ ప్రాంతా లనుంచి తీసుకువచ్చి చేపలకు వేయడం వలన చెరువులు చుట్టు ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చేపలు చెరువుల్లో గల వృధా నీరు పంటపోలాల్లోకి వదలేయడం వలన పంటలు నాశనం అవుతున్నాయని తెలిపారు. కోర్టు తగాదాల్లో ఉన్న ప్రభుత్వ భూములను అదికారులు కళ్ళ గప్పి 2005 లో సుప్రీంకోర్టు తీర్పు తో నిషేదింపబడిన ఆఫ్రికన్ సీడు, కేట్ ఫీస్ ను తీసుకు వచ్చి పెంపకాలు చేపడుతున్నారని,కేట్ పీస్ తినడం వలన మెదడు వ్యాపు వ్యాదితో పాటు కెన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాలు వస్తాయని అన్నారు. గ్రామాల్లో దేవదాయ భూములను దేవదాయ శాఖ అదికారులు నుంచి పంటలు పండించుకోవడం కోసం కొంతమంది బాధ్యత గల వ్యక్తులు బీనామి రైతులు పేరున లీజు లకు భూములు తీసుకోని, చేపలు చేరువులకు, మరలా ఎక్కువ డబ్బులకు లీజులుకు ఇచ్చుకుంటున్నారని తెలిపారు. వ్యర్థాపదార్థాలతో చేపలు, పెంచడంవలన,ఆ చేపలను తినేవారికి రోగాలు రోష్టులు వచ్చి ఆనారోగ్యం పాలు అవుతున్నారన్నారు. చేపలు చేరువుల్లో వ్యర్థ నీటిని తాగి పసువులు రోగాలు బారిన పడి చనిపోతున్నాయన్నారు. దీనిపై బాధిత రైతులు మత్స్యశాఖ అదికారులకు పిర్యాదులు చేసిన మామ్ముళ్ళుకు కక్కుర్తి పడి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇరిగేషన్ నీళ్ళు కూడా రైతులకు అందకుండా చేపలు చేరువులకు వినియోగించు కోవడం వలన కొన్ని సందర్భాల్లో రైతులకు, పంట పోలాలకు నీళ్ళు అందడం లేదని తెలిపారు. దీనిపై విజిలెన్స్ అధికారులకు దర్యాప్తు కు అప్పగిస్తే బాదిత రైతులకు న్యాయం జరుగుతుందని వెంటనే అక్రమ చేపలు చేరువులుపై దర్యాప్తు విజిలెన్స్ అధికారులుకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

# అయినా మనసు మారలేదు!.

## ఆత్రేయ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం

### ఒకరికిస్తే మరలిరాదు.. ఓడిపోతే మరిచిపోదు.. గాయమైతే మాసిపోదు..



మిగిలిపోతే అతుకపడదు.. (మనసు గతి ఇంతే- ప్రేమనగర్), కన్ను నీదని వేళ్ళు నీదని పొడుచుకుంటే రాదా రక్తం.. రక్తమెంతగా ధారపోసినా దొరుకుతుందా మళ్లీ హృదయం (మనసులేని బ్రతుకొక నరకం- సెక్రేటరీ), ఊహల ఉయ్యాలవే మనసా మాయల దెయ్యానివే.. లేనిది కోరావు ఉన్నది వదిలేవు.. ఒకపోరపాటుకు యుగములు పొగిలేవు (మౌనమే నీ భాషా ఓ మూగ మనసా - గుప్పెడు మనసు), కునుకు పడితే మనసు కాస్త కుదుట పడతది.. కుదుట పడ్డ మనసు తీపి కలలు కంటది (పాడుతా తీయగా చల్లగా- మూగమనసులు), వంటి మనసుకు హత్తుకునే సాహిత్యం వింటున్నప్పుడు మనసుకవి ఆచార్య ఆత్రేయ గుర్తుకు రాక మానరు కదూ!. దేవుడు, మనిషి, మనసు లాంటి పదాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిఎన్నో మధుర, యుగళ, విషాద, భక్తి, జానపద, విరహ గీతాలు రూపకల్పన చేసిన ఆత్రేయ సూళ్లూరు పేట, మంగళం పాడులో 1921 మే7 న జన్మించారు ఆత్రేయ. ఆయన అసలు పేరు కిలాంబి వెంకట నరసింహాచార్యులు. గోత్రనామం ఆత్రేయ గనుక ఆ పేరునే తన పేరుగా స్థిరపరచుకున్నారు. ఆయన చిన్న తనం నుంచి చదువు కంటే నాటకాల మీదనే ఎక్కువ శ్రద్ధ చూపించేవారు. ఒకసారి రాజన్ అనే మిత్రుడి సాయంతో ఇంట్లోని వెండి గ్లాసులు అమ్మేసి, ఎవరితో చెప్పకుండా మద్రాసు బస్సెక్కారు. అక్కడ పడరాని పాట్లు పడ్డారు. ఆ పరిస్థితుల్లోనే వీధి దీపం కింద కూర్చుని "గౌతమ బుద్ధుడు" అనే నాటకం రాసి దాన్ని యాభై రూపాయలకు అమ్మి, ఆ డబ్బుతో కొన్నాళ్ళు నెట్టుకు వచ్చారు. అప్పుడే నటుడు రమణా రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొన్నాళ్ళకు అతి కష్టం మీద షావుకారు (1950) చిత్రానికి మాటలు రాసే అవకాశం లభించింది. అయితే అప్పట్లో ఆయనకు ఆరోగ్యం భాగలేక వదులుకోవలసి వచ్చింది. ఆతర్వాత మనోహర చిత్రానికి డైలాగ్స్ అసిస్టెంటుగా మాట సాయం అందించారు. ఎట్టకేలకు దీక్ష చిత్రంలో 'పోరాబాబూ పో' అనే పాట రాసే అవకాశం కలిగింది. ఆనాడు నడక ప్రారంభించిన ఆ కలానికి ఆ తర్వాతి రోజుల్లో ఏ మాత్రం విశ్రాంతి లేకుండా పోయింది. కొన్ని వందల చిత్రాలకు మాటలు, పాటలు రాశారాయన. 1961లో వచ్చిన వాగ్దానం చిత్రానికి దర్శకత్వం వహించారు. కోడేనాగు చిత్రంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆచార్య ఆత్రేయ కాలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం అన్ని వర్గాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. మనిషికీ దైవానికి ఈనాటి నుంచో వైరమూ.. వీడికోరిక వాడు తీర్చడు వాడి దారికీ వీడు వెళ్ళడు (మనసులేని దేవుడు), తప్పునాది కాదంటే లోక మొప్పుతుందా నిప్పులాంటి సీతకైనా తప్పు చెప్పకుండా (రాయిని ఆడది), కడుపుకాలే కష్టజీవులు ఒడలు విరిచి గనులూ తొలచి చెమట చలువను చేర్చి రాళ్లను తీర్చినారు తెలుసుకో (కారులో షికారుకెళ్లి), కదిలే శిలగా మారిపోతిని కథనైనా మిగిలి పోతిని (నాలుగు కళ్ళు ఒక్కటైనాయి) ఇలా ఎన్నో మధుర గీతాలను రచించి శ్రోతలకు అందించారు. ఒక తెలీ ఫోనులు ఉదాహరణగా చేసుకొని బుచ్చాడమ్మా బూచాడు బుల్లి పెట్టెలో ఉన్నాడు, కళ్లకెప్పుడు కనబడడు కబురులెన్నో చెబుతాడు (బడిపంతులు), అంటూ రాయగల చేవ ఆత్రేయకే చెల్లింది.

ఆయన రచనలను ఏ కోణంలో చూసినా ఓ వైవిధ్యమైన అందం తొణికిసలాడుతోంది. మీరు మనసు మీద ఎక్కువ పాటలు, మాటలు రాస్తారెందుకూ అని విలేకరి ప్రశ్నించగా మనసు మీద మనసు పడ్డాను నాయనా అని సున్నితంగా సమాధానం చెప్పారు ఆత్రేయ 1989 సెప్టెంబర్ 13న కన్నుమూశారు. ఎక్కడ ఉన్నా ఏమైనా మనం ఎవరికి వారే వేరైనా (నీ సుఖమేనే కోరుతున్నా), ఈ జీవన తరంగాలలో ఆ దేవుని చదరంగంలో (జీవన తరంగాలు), వంటి జనం మెచ్చే పాటలు, మాటలు రాసిన ఆత్రేయ అందరి మదిలో చిరస్థాయిగా మిగిలిపోతారు.

**- పిడుగు సావిత్ర,**
సెల్ 9542968088లి



డా.వైఎస్.రాజశేఖరరెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శనివారం ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళసంఘాల మహిళలకు ఋణమాఫీ చేయుటలో భాగముగా వైఎస్ఆర్ ఆసరా సంకల్పించినారు. ఇందులకు గాను మా 38 వ డివిజన్ కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు యావన్మంది సంయుక్తముగా ముక్త కంఠము తో హర్షం వెలిబుచ్చినారు. పిదప పై కార్యక్రమంలో జోన్.3 టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహార వెంకట రత్నం, మాజీ కార్పొరేటర్ బొదిలపటి ఉమా మహేశ్వర రావు,వార్డు ప్రెసిడెంట్ సన్యాసి రావు, వల్లిశ్రీనివాసారావు, రాము, సచివాలయం అడ్మిన్ గణేష్, వెల్ఫేర్ సెక్రెటరి లు ప్రసాద్. రాజు, నాగేశ్వరరావు, రామకృష్ణ సచివాలయం సిబ్బంది, వాలంటరీస్, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## 27వ రోజు జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన




కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ ఆందోళన 27 వ రోజు కొనసాగించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్, నాయకులు వివిఎన్ కుమార్ లు మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని, ఇన్సూరెన్స్ చేయించాలని, పీఎఫ్,ఈ.ఎస్.ఐ. కాకినాడలోనే జమ చేయాలనే డిమాండ్‌లతో ఆందోళన ప్రారంభించి నెల రోజులు గడిచినా అధికారులు స్పష్టంగా స్పందించక పోవడం సమంజసంగా లేదన్నారు. ఇటీవల తులసమ్మ అనే శానిటేషన్ వర్కర్ కోవిడ్ బారిన పడి మరణించిన సంగతి అందరికి తెలిసిందే అన్నారు. అటువంటి పరిస్థితి మరొకరి రాకుండా చూడాలని కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు జూలైలోనే వినతి పత్రాలు సమర్పిం చామన్నారు. సూపరింటెండెంట్‌ను పలుమార్లు కలిసామన్నారు. కాంట్రాక్టు ప్రతినిధులతో చర్చలు ఏర్పాటు చేస్తామని చెప్పి వారం గడిచినా ఫలితం దక్కలేదన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే సమ్మె చేయక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబుతో పాటు యూనియన్ నాయకులు కళ్యాణ్, ఆర్. రమేష్, జె.శేషు, వాసు, దుర్గా ప్రసాద్, కృష్ణ వేణి,తలుపులమ్మ, భాగ్యవతి, కుమారి, భీష్మ, రవి తదితరులు పాల్గొన్నారు.



## నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

కాకినాడ రూరల్ : నోటి ఆరోగ్యం మొత్తం శారీరిక ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉన్నందున నోటిని పరిశుభ్రంగా ఉంచాలని ప్రముఖ దంత వైద్యులు డా.అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు.సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో నోటి పరిశుభ్రత దినోత్సవాన్ని పురష్కరించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.నోటి ఆరోగ్యం మొత్తం శారీరక ఆరోగ్యంతో ముడిపడి ఉందన్నారు. నోటిలో ఉండే బ్యాక్టీరియా రక్త ప్రవాహంలోకి ప్రవేశిస్తే రక్తపు గడ్డలను తయారయ్యేలా చేస్తాయి అన్నారు. మధుమేహం,గుండె జబ్బులు,అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు రావడానికి నోటి అపరిశుభ్రత కూడా కారణమన్నారు. రోజుకు రెండు పూటలా దంతాలను శుభ్రపరచడంతోబాటు ఏది తిన్నా,త్రాగిన నీటితో నోటిని పుక్కిలించాలని డా.అడ్డాల తెలిపారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, పివి.రాఘవరావు,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

### - అవినీతి రహిత పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం... - అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు
### - మహిళలకు భరోసా వైయస్సార్ ఆసరా.... - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్భాష



కడప : -మహిళల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా మహిళల రుణ మాఫీ చేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి. అంజాద్భాష పేర్కొన్నారు.

శనివారం అంబేద్కర్ భవన్, గాంధీనగర్ హైస్కూల్ నందు నిర్వహించిన వైయస్సార్ ఆసరా వారోత్సవాల కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వం... ప్రజల సుఖసంతోషాలు కోరే ప్రభుత్వంమన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ప్రజలు సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో ఉండాలని అనునిత్యం తపన పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రివర్యులు గతంలో తమ సుదీర్ఘ పాదయాత్ర నందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేర్చుకుటూ ముందుకు వెళ్తున్నారన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ప్రవేశపెట్టి డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేశారన్నారు. ప్రతి మహిళ భర్త సంపాదన మీద ఆధారపడకుండా తమ కుటుంబాన్ని తాము పోషించుకునే విధంగా మహిళలు అందరినీ లక్షాధికారులను చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లారన్నారు. ఆయన మరణానంతరం డ్వాక్రా సంఘాలు నిర్వీర్యమైయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ సుదీర్ఘ పాదయాత్రలో మహిళల సమస్యలన్నీ గుర్తించి డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో నేడు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా మొదటి విడత కింద 32 కోట్ల 50 లక్షల రూపాయలు కడప నగరానికి రావడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రివర్యులు మహిళా పక్షపాతిగా మహిళల పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పథకం లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటి సంతకం అవ్వాతాతల పెన్షన్ల పెంపుదలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేయడం జరిగిందన్నారు.

జగనన్న అమ్మఒడి ద్వారా పిల్లల చదువుల కోసం ఏడాదికి 15 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న విద్యా దీవెన ద్వారా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వంటి కోర్సులు చదివేందుకు ఏ కాలేజీలో సీటు వచ్చినా పూర్తిస్థాయిలో ప్రభుత్వమే వారికి ఫీజు మొత్తం చెల్లించడం జరుగుతుందన్నారు. వైయస్సార్ చేయూత ద్వారా 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలందరికీ ఏడాదికి 18,750 రూపాయలు వారి ఖాతా కు జమ చేయడం జరుగుతుందన్నారు. వీరికి నాలుగు విడతల్లో మొత్తం 75 వేల రూపాయలు చెందుతుందన్నారు.45 నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు అనేక సమస్యలు ఉంటాయని వీరి సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ చేయూత ద్వారా ఈ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా కుల మత వర్గ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి 18,750 రూపాయలు వారి ఖాతా కు జమ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారని నేడు ఎవ్వరికి ఒక్క పైసా కూడా లంచం ఇవ్వకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మీ ముంగిటకే ప్రభుత్వ పథకాలు చేర్చడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రివర్యులు సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల వస్తా తీసుకువచ్చి ఆయా సచివాలయాల పరిధిలో నే ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి మొదటి ఏడాదిలోనే లక్షా 35 వేల మందికి గ్రామ సచివాలయలలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉద్యోగాల కల్పనలో ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా అభ్యర్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందన్నారు.2 లక్షల 50 వేల మంది నిరుద్యోగ యువతకు వాలంటీర్లుగా నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి సచివాలయ సిబ్బంది వెన్నుముక లాంటి వారని సచివాలయ పనితీరును అధికారులు ప్రతినిత్యం విజిట్ చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో మహిళలు పడుతున్న బాధలను గుర్తించి ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర వ్యాప్తంగా 14 వందల కోట్ల రూపాయలు సున్నా వడ్డీ రుణాలు మహిళలకు మంజూరు చేయడం జరిగిందన్నారు.

డ్వాక్రా మహిళలు వైఎస్ఆర్ ఆసరా ద్వారా ఇచ్చిన డబ్బు పెట్టుబడి కింద పెట్టుకొని దాంతోపాటు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళల వ్యాపారాల కోసం అముల్, హిందుస్థాన్ లివర్, రిలయన్స్ కంపెనీ, వంటి పెద్ద పెద్ద కంపెనీల తో మాట్లాడి నేరుగా కంపెనీల నుంచి సరుకు ద్వాక్రా మహిళల అంగళ్ళ కు చేరే విధంగా ముఖ్యమంత్రివర్యులు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నేరుగా కంపెనీల నుంచి అంగళ్ళ కు సరుకు రావడం వల్ల అంగళ్ళ యజమానులకు 15 శాతం ఆదాయం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు.

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఇంటి పట్టాలు పంపిణీ చేసిన తర్వాత రాబోయే నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వమే ఇల్లు కట్టించి లబ్ధిదారునికి ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు అయితే 5 సంవత్సరాల తర్వాత ఆ ఇల్లు అమ్ముకునే అవకాశం కూడా వారికి కల్పించడం జరిగిందన్నారు. నగరంలో సుమారు 25 వేల మందికి ఇంటి పట్టాలు సిద్ధం చేయడం జరిగిందని త్వరలో అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకున్న వెంటనే ఇంటి పట్టా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రివర్యులు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారని మహిళలందరూ ముఖ్యమంత్రివర్యులకు ఆశీస్సులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి వర్యుల చిత్రపటానికి ఉప ముఖ్యమంత్రి వర్యులు ద్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా 9, 10, 11, 12, 13, 22 డివిజన్లకు సంబంధించి అంబేద్కర్ భవన్ నందు 245 స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 46 లక్షల రూపాయల రుణమాఫీ అర్హత పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. మరియు

14, 15, 19, 20, 21 డివిజన్లకు సంబంధించి గాంధీ నగర్ హై స్కూల్ నందు 442 స్వయం సహాయక సంఘాలకు సంబంధించి కోటి 518 లక్షల రూపాయల రుణమాఫీ అర్హత పత్రాలను డ్వాక్రా మహిళలకు ఉప ముఖ్యమంత్రి వర్యులు చేతులమీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, మెప్మా పిడి రామ్మోహన్రెడ్డి, మెప్మా సి ఎం ఎం హరి ప్రసాద్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు సుభాన్ భాష, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు వెంకట సుబ్బమ్మ, డ్వాక్రా మహిళలు, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పసుపులేటి మనోజ్ కుమార్, నగరంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు హరీష్ భాష, మల్లికార్జున, పద్మావతి, నాగేంద్ర ప్రసాద్, భాస్కర్ వర్మ, సుబ్బరాయుడు, కె బాబు, చంద్రమౌళి, రమణ యాదవ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## 1022 సంఘాలకు 29 కోట్ల రుణమాఫీ

### వెలుగు ఏపిఎం గోవిందరావు

గొలుగొండ : గొలుగొండ మండలం మొత్తం 1022 సంఘాలకు గాను 29 కోట్ల రూపాయలు రుణమాఫీ కాగా మొదటి విడతగా 7 కోట్ల రూపాయలు ఆయా సంఘాల ఖాతాలో జమ చేయడం జరిగిందని గొలుగొండ వెలుగు ఏపిఎం గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 125 గ్రూపులకు గ్రూపు తీసుకున్న 7,50,000 రూపాయలు పూర్తిగా ఒక వాయిదా కూడా చెల్లించకుడా మొత్తం రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ద్వారా డ్వాక్రా మహిళలు అందరికీ న్యాయం జరిగిందన్నారు.

## మహిళలకు ఆసరా అభినందనీయం : పుల్ల కోటేష్

### సర్పవరం గ్రామంలో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



కాకినాడ రూరల్ : మహిళల రక్షణకు దేశ చరిత్రలోనే దిశ చట్టం ప్రవేశ పెట్టిన రాష్ట్ర సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ...కుటుంబాల అభివృద్ధికి ఆసరా అందించడం అభినందనీయమని సర్పవరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పుల్ల కోటేశ్వరరావు అన్నారు. సర్పవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భవననిర్మాణ కార్మికుల భవనం వద్ద డ్వాక్రా మహిళతో జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పుల్ల కోటేశ్వరరావు పాత్రికేయులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మొనగాడుగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా తొంభై లక్షల మంది అక్కా చెల్లమ్మలకు డ్వాక్రా సంఘంలో మొదట విడతగా నగదు జమ చేసిన సందర్భంగా మహిళలు అంతా సీఎం జగన్‌కు,మంత్రి కన్నబాబుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్ల శ్రీను, కొప్పిశెట్టి శేఖర్, కొప్పిశెట్టి శివ, వనుము మురళి,పుల్ల కోటేష్ యూత్ అమలకంటి బాబీ ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే సీఎం జగనన్న లక్ష్యం

- బాబు హయాంలో పచ్చ చొక్కాల వారికే ప్రభుత్వ పథకాలు
- జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమం
- ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు




సీతమ్మధార: రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని, ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు పేర్కొన్నారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం అధ్వర్యంలో వైయస్సార్ అసరా పథకం వారోత్సవాల సందర్భంగా 2వ రోజు ఏర్పాటుచేసిన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మాట్లాడుతూ

సుదీర్ఘ పాదయాత్ర లో పేద. మధ్యతరగతి మహిళల కష్టాలు స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన నవరత్నాల్లో భాగంగా వైయస్సార్ అసరా పథకం ఉద్భవించిందన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక సీఎం జగనన్న సంరక్షణలో మహిళలందరు పండుగ వాతావరణంలో ఉన్నారని, ఇచ్చిన మాట ప్రకారం నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసరా పేరుతో మహిళలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చి 6, 700 కోట్ల రూపాయలను మహిళల ఖాతాలో నేరుగా జమ చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళల ఈ ఆర్థిక మొత్తాన్ని పిల్లల భవిష్యత్ కోసం సద్వినియోగం చేసుకోవాలని కె కె రాజు సూచించారు. గత తెలుగుదేశం పాలనలో పచ్చ చొక్కాల వారికే ప్రభుత్వ పథకాలు అందేవి ఆ పాలనకు భిన్నంగా జగనన్న ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను నేరుగా వారికి అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మహిళల అధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి మహిళలందరూ సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశార. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, వార్డు అభ్యర్థులు, పలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ ఆసరా బృహత్తర పథకం

## రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణదాస్




నరసన్నపేట : వై.యస్.ఆర్ ఆసరా పథకం దేశంలోనే బృహత్తర పథకం అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. వై.యస్.ఆర్ ఆసరా పథకం వారోత్సవాలలో భాగంగా నరసన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలతో శనివారం జరిగిన సదస్సులో డిప్యూటీ సీఎం క్రిష్ణదాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే బృహత్తర కార్యక్రమం వై.యస్.ఆర్ ఆసరా పథకం అని పేర్కొన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో అక్కా చెల్లెమ్మల ఆర్థిక ఇబ్బందులు స్వయంగా చూసిన జననేత జగన్ తన మేనిఫెస్టోలో వై.యస్.ఆర్ ఆసరాను చేర్చారని చెప్పారు. ప్రతిష్టాత్మకమైన నవరత్నాల కార్యక్రమంలో దీన్ని భాగం చేశారని పేర్కొన్నారు. అక్కా చెల్లెళ్ల ఆర్థిక అభివృద్ధికి వై.యస్.ఆర్ ఆసరా పథకం దోహదం చేస్తుందని ఆయన అన్నారు. 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలుగా ఉన్న మొత్తం సొమ్మును నాలుగు దఫాలుగా సంఘాల ఖాతాల్లోకి జమ చేస్తామని ఆయన చెప్పారు. మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వం మాది అని, ఎవరేమనుకున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని డిప్యూటి సి.యం ప్రకటించారు. జిల్లాలో 51,764 సంఘాలు ఉన్నాయని, అందులో దాదాపు ఆరు లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. సంఘాలకు రూ.1508 కోట్లు నాలుగు విడతల్లో చెల్లిస్తామని అన్నారు. తొలి విడతగా రూ.377 కోట్లు జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వై.యస్.ఆర్ ఆసరా పథకం కింద శుక్రవారం వేయడం జరిగిందని ఆయన చెప్పారు.



డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను నేరుగా వారికే చెల్లిస్తూ ఆసరా వారోత్సవాలు నిర్వహించాలనీ ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. నరసన్నపేటలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని క్రిష్ణదాస్ తెలిపారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణ స్థానికంగా జరుగుతుందని, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తున్నామని ఆయన తెలిపారు. మహిళా సాధికారత, మహిళా అభ్యున్నతికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొంటూ వై.యస్.ఆర్ సంపూర్ణ పోషణ, అమ్మఒడి, వై.యస్.ఆర్ వాహన మిత్ర, వై.యస్.ఆర్ చేయూత, చేదోడు తదితర పథకాలతో అన్ని వర్గాల సంక్షేమానికి అడుగులు వేస్తున్నామని ఆయన గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు నిర్వహించిన పాలాభిషేకంలో డిప్యూటి సి.యం పాల్గొన్నారు. ప్రాంగణానికి చేరుకున్న డిప్యూటి సి.యం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎం.పి.డి.ఓలు, తహశీల్దార్లు, డి.ఆర్.డి.ఓ అధికారులు, తదితర అధికార, అనధికారులు పాల్గొన్నారు.



# క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది

## తల్లిదండ్రులు పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని ప్రభ క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవంలో మంత్రి అవంతి శ్రీనివాస్



మదురువాడ : క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎం పాలెంలోని సాంకేతిక కాలేజీలో ప్రభా క్రికెట్ అకాడమీ ని మంత్రి అవంతి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా అవసరం అని అన్నారు. 13 జిల్లాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు తమ ప్రభుత్వం అత్యధిక బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. అత్యంత వేగంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న మదురువాడలో ఇటువంటి అకాడమీల అవసరం ఎంతైనా ఉందని అయన అభిప్రాయపడ్డారు, ఇప్పటికే కొమ్మడిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చివర దశలో ఉందని త్వరలో దానిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు అలాగే క్రీడా అకాడమీల ద్వారా పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో టర్ఫ్ వికెట్,మ్యాట్ ,ఫిజికల్ ట్రైనింగ్ ఏర్పుటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ప్రభాస్ చిల్డ్రన్స్ హెూమ్ బ్రాండ్ అంబాసిడర్ పి. ఉషశ్రీ మాట్లాడుతూ క్రికెట్ నేర్చుకోవాలన్న ఆసక్తి ఉన్నవారికి ఈ అకాడమీ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అన్ని సదుపాయాలతో మంచి నైపుణ్యత గల కోచులతో అకాడమీ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రభ క్రికెట్ అకాడమీ చీఫ్ కోచ్ తాటి ప్రభాకర్,సాంకేతిక కాలేజీ కరెస్పాండంట్ ఎస్వీ హెచ్ రాజేంద్ర, వైఎస్ ఆర్ సిపి నాయకులు కె.శివ ప్రసాదు,మధు భట్, ఆంధ్రా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విజయమోహన్ నరవాని , విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకరాలు బెందళం పద్మావతి,అకాడమీ ప్రతినిధులు నాని , ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అండగా ముఖ్యమంత్రి

## రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు



శ్రీకాకుళం : రాష్ట్రంలో పేదలకు అండగా ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఉంటారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటి పరిధిలో గల చిన్నబాడం గ్రామనికి చెందిన డిక్కల వేదవతి ఇటీవల అనారోగ్యం భారీన పడ్డారు. అనారోగ్యం నుండి కోలుకోవడానికి అవసరమగు ఖర్చు పెట్టే స్థోమత లేక దయనీయ స్థితిలో ఉన్న వేదవతికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి సహాయం లభిస్తుందని తెలియడంతో దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిదికి వేగవతి దరఖాస్తు చేయగా శాసన సభ్యులుగా ఉన్న అప్పల రాజు చొరవ తీసుకుని ఆమెకు రూ.25 వేలు మంజూరు కావడానికి కృషి చేసారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన రూ.25 వేల చెక్కును మంత్రి శనివారం వేదవతికి పలాసలో అందించారు. పేదలకు అండగా ముఖ్య మంత్రి ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఇది రైతులకు శుభపరిణామం

## మంత్రి కన్నబాబు



పశ్చిమగోదావరి: రైతుల నుంచి ప్రభుత్వమే పొగాకు కొనుగోళ్ల చేయటం అనేది చరిత్రలో నిలిచిపోతుందని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఈ మేరకు తణుకులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'తణుకులో అతి త్వరలోనే మార్కెట్ యార్డు నిర్మిస్తాం. చెరకు పంటకు ప్రత్యామ్నాయ పంటను రైతులకు సూచిస్తాం. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎరువుల కొరత రాకుండా చూస్తాం.

ఎక్కడైనా డీలర్లు బ్లాక్ చేసినా.. అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం. సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఆర్‌బీకేల వలన బయట డీలర్లు కూడా తక్కువ ధరలకే అమ్మాల్సి వస్తుంది. ఇది రైతులకు శుభపరిణామం. ఆయిల్ ఫామ్ రైతులకు మెరుగైన ధర లభించడంతో వారు కూడా సంతోషంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో ఏఎంసీ గోడౌన్స్ అన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేయిస్తాం' అని మంత్రి కన్నబాబు తెలిపారు.

# 10 సం॥రాల ప్రత్యేక హెూదాను మరచిన బీజేపీ ప్రభుత్వం

## - వైకాపా ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలి
## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి



విశాఖపట్నం : 2014 ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా తో పాటు, ప్రత్యేక ప్యాకేజీ ను ప్రకటిస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఆ హామీని మరిచిపోయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి దుయ్యబట్టారు. ఈ విషయమై ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఐదేళ్లపాటు ప్రత్యేక హెూదా ఇస్తామని పార్లమెంట్లో మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో 2014 ఫిబ్రవరి నెలలు యూపీఏ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో పాటు 2014 మార్చి నెలలో కేంద్ర క్యాబినెట్ అమలు కూడా చేసింది కానీ 2014 ఏప్రిల్ తర్వాత కొత్తగా బిజెపి ఆధ్వర్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హెూదా తో పాటు రాష్ట్రానికి 5 లక్షల కోట్ల రూపాయలు నిధులు సమకూరుస్తామని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇప్పటివరకు దాని మరిచిపోయారు 2014 నుండి 2018 వరకు బిజెపి ప్రభుత్వం తో కలిసి ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా ప్రత్యేక హెూదా సాధించలేక పోయింది. ఇప్పుడు రాష్ట్రంలో పరిపాలిస్తున్న వై ఎస్ ఆర్ సి పి పార్టీ కూడా 2019 ఎన్నికల్లో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధిస్తామని మేనిఫెస్టోలో పేర్కొనబడింది. దానిని నమ్మి ప్రజలు రాష్ట్రంలో వైసిపి పార్టీకి యొక్క 21 మంది ఎంపీలను గెలిపించారు. ఇప్పటి వరకు సాధించే విషయంలో వైసిపి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేలేకపోయింది ప్రత్యేకహెూదా 2014 విభజన చట్టంలో ఉన్న సంస్కరణలను సాధించుకుంటే రాష్ట్రంలో పారిశ్రామికంగా వ్యవసాయ రంగం పరంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది . రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావటం వల్ల సుమారు లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు ఉపాధి పథకాలు వస్తాయి రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది ఈ విషయాన్ని గమనించి ఈనెల 15వ తారీఖున జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో మన రాష్ట్ర ఎంపీలు ప్రత్యేక హెూదాను సాధించే విషయంలో కృషి చేయాలని రాష్ట్ర అభివృద్ధి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కోరిక తీర్చాలని కోరుతున్నాను.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com